APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 13- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 19 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# కవిత యూటర్న్!



- ఫలించిన శోభమ్మ చర్చలు?
- కవిత కుమారుడి బర్త్‌డేకు కూడా వెళ్లని తల్లి శోభమ్మ
- భర్త అనిల్ బర్త్‌డేకు హాజరైన వైనం
- కొన్నాళ్లు ఓపికగా ఉండాలని, అన్నీ సర్దుకుంటాయని కవితకు భరోసా
- ఆమె తిరిగి బీఆర్ఎస్‌లోకి రానున్నారన్న ప్రచారం?



**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :** ఎమ్మెల్సీ కవిత ఇంటికి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సతీమణి శోభ వెళ్లారు. బుధవారంరాత్రి ఆమె అల్లుడు, కవిత భర్త అనిల్ పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభ తన కూతురు

మిగతా 2వ పేజీలో..

## వదిలే ప్రసక్తే లేదు

- సీబీఐకి కంప్లైంట్ చేస్తా!
- కవిత సంచలన ప్రకటన
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి
- కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ అని కీలక వ్యాఖ్యలు
- సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్‌దే గెలుపు
- గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కవితకు ఘన సత్కారం

2 లో..

# ప్రమాణ పూర్తిగా బాధ్యతల్లోకి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

- ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ,సుప్రీం చీఫ్‌జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు,మాజీ ఉప రాష్ట్రపతులనూ ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా,ఎన్డీయే కూటమి నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల

మిగతా 2వ పేజీలో..

# ధన్‌ఖడ్ కనిపించారు!



- రాష్ట్రపతి భవన్‌లో మాజీ ఉపరాష్ట్రపతి
- రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారానికి హాజరు
- రాజీనామా తరవాత తొలిసారి దర్శనం
- వెంకయ్యనాయుడుతో కులాసా కబుర్లు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే

మిగతా 2వ పేజీలో..



# ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

- రాహుల్‌కు కెటిఆర్ గట్టి సవాల్

**హైదరాబాద్- నీలగిరివార్త :** బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి

మిగతా 2 లో..

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన పక్కా ఏర్పాట్లు చేయాలి
- గోదావరి పరీవాహక ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలి
- బాసర - భద్రాచలం టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సూచన
- పుష్కరాలపై ఐసీసీ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్- నీలగిరివార్త :** గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పుష్కరాలకుశాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతోపాటు పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి

మిగతా 2వ పేజీలో..

# పెద్దన్న వస్తున్నారా!



- ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్
- క్వాడ్ సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్

**వాషింగ్టన్ :** రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్ -అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ సభకు కలిసిరాని కాలం!

- భారీ వర్షాలే కారణం
- కామారెడ్డి సభ వాయిదా



**హైదరాబాద్- నీలగిరివార్త:** కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది.

## కోర్టు ఆవరణలో వేషాలకు చెక్

- సుప్రీంకోర్టులో నిషేధాజ్ఞలు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీచేసింది. మీడియా ఇంటర్వ్యూలు, వార్తల ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో నిర్వహించాలని పేర్కొంది.



## స్పైస్‌జెట్ విమానానికి తప్పిన ముప్పు

- టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం
- ముంబైలో క్షేమంగా దిగిన ఫ్లైట్

# డీజిల్‌లో ఐసోబుటనాల్

- ఇంధన ధరల దృష్ట్యా ప్రయోగం
- కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణామంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదా చేయటంతోపాటు భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్‌లో ఇథనాల్ మిక్సింగ్‌పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు

మిగతా 2వ పేజీలో..



# మేడారంలో ఆధునీకరణ పనులు

- మంత్రులు,అధికారులతో పొంగులేటి సమీక్ష
- సిఎం ఆమోదం తీసుకుని వంద రోజుల్లో పూర్తి




**హైదరాబాద్- నీలగిరివార్త:** ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

మిగతా 2వ పేజీలో..



## రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

- బీఆర్ఎస్ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్‌సర్కార్‌ను మాజీ మంత్రిహరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి

మిగతా 2వ పేజీలో..

# వచ్చే ఎన్నికల్లో గెలవలేం!

- తేల్చేసిన సీనియర్ మంత్రి
- మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ప్రజలు, అక్కడున్న కార్యకర్తలు షాక్!
- ఎన్నికల్లో నేను గెలుస్తానో? లేదో?
- పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో?
- మంత్రి జూపల్లి చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారం?



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పట్టుమని పది మాసాలు కాకముందే తెలంగాణ రాజకీయాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా బోథ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందో? లేదో?తెలియదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని స్థానికులు కోరగా, దీనికి స్పందిస్తూ జూపల్లి ఈ షాకింగ్ కామెంట్స్ చేశారు. రాబోయే ఎన్నికల్లో నేను గెలుస్తానో? లేదో? తెలియదు. ఒకవేళ నేను గెలిచినా? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో? అని చెప్పలేను. అందుకే ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఒక అధికార పార్టీ మంత్రి తన సొంత ప్రభుత్వ భవిష్యత్తుపైనే

మిగతా 2వ పేజీలో..

# రానున్న దశాబ్దకాలంలో మారనున్న రూపురేఖలు

- ఖఠిన చర్యలతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం
- స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు
- అమరావతిలో నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో చంద్రబాబు



**అమరావతి - నీలగిరివార్త :** భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు,దేశంలో అద్భుతాలు జరుగుతాయన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని

మిగతా 2వ పేజీలో..



## సినీఫక్కీలో దారి దోపిడీ

- వ్యాపారిని ఫాలో అవుతూ దారి దోపిడీ
- 40 లక్షల నగదుతో ఉడాయించిన దుండగులు
- మధ్యలో కారు బోల్తా
- మరో కారులో జంప్

**రంగారెడ్డి- నీలగిరివార్త :** శంకర్ పల్లి సమీపంలోని కొత్తపల్లి దగ్గర పట్టపగలే దుండగులు దారి దోపిడీకి పాల్పడ్డారు. కారులో ప్రయాణిస్తున్న స్టీల్ వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని దుండగులు

మిగతా 2వ పేజీలో..



## అమ్మకు మాజీ ఎమ్మెల్యే ఓదెలు నివాళి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యమ మాతృమూర్తి అమృత మల్లమ్మకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు నివాళులు అర్పించారు. మంచిర్యాల జిల్లా మంద మర్రి పట్టణంలోని క్రాంతి పాఠశాల వ్యవస్థాపకుడు తెలంగాణ ఉద్యమకారులు స్వర్గీయ భవానంద్ మాతృమూర్తి అమృత మల్లమ్మ అనారోగ్యంతో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. అమృత మల్లమ్మ మరణ వార్త తెలుసుకున్న పట్టణ ప్రవేట్ పాఠశాలల అధిపతులు, ప్రధాన ఉపాధ్యాయులు, ప్రోగ్రెస్ హై స్కూల్ వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు సహా పలువురు శుక్రవారం మల్లమ్మ మృత దేహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లల ఓదెలు మాట్లాడుతూ మల్లమ్మ కుమారుడు భవానంద్ క్రాంతి పాఠ శాల వ్యవస్థాపకుడు అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా జరిగిన ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప ఉద్యమకారుడు అని అన్నారు. క్రాంతి పాఠశాల ఉపాధ్యాయులుగా సేవలు అందించిన భవానంద్ మృతి చెందిన విషాద ఘటన మరువకముందే మల్లమ్మ మృతి చెందటం చాలా బాధాకరం అని ఓదెలు అన్నారు. అమృత మల్లమ్మకు నివాళులు అర్పించి మల్లమ్మ కుమారులు సుధాకర్, కుమారస్వామి ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పట్టణ రాజకీయ పార్టీల నాయకులు జంగిల్ రవీందర్, సోతుకు సుదర్శన్, కొంగల తిరుపతి రెడ్డి, పాలు శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, బండారు సూరిబాబు, అబ్బాస్, బండారి కనకయ్య, బట్టు రాజకుమార్, తోట సురేందర్, సిపిల్లి సాగర్, నరసయ్య తదితరులు కలిసి నివాళులర్పించారు.

## స్పైస్‌జెట్ విమానానికి తప్పిన ముప్పు

**ముంబై :** గుజరాత్‌లోని కండ్లా నుంచి ముంబయికి క్యూ400 స్పైస్‌జెట్ విమానం శుక్రవారం మధ్యాహ్నం బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 75 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే, టేకాఫ్ అయిన వెంటనే విమాన చక్రాల్లో ఒకటి రన్‌వేపైనే ఊడిపోయింది. విమానం నుంచి ఏదో వస్తువు పడినట్లు గుర్తించిన ఎయిర్‌పోర్టు టవర్ కంట్రోల్ అధికారులు.. రన్‌వేపైకి తనిఖీ బృందాలను పంపించారు. విమానం టైరు అని గుర్తించిన వెంటనే అప్రమత్తమయ్యారు. ముంబయి విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. కుడివైపు ఉన్న రెండు–టైర్లలో ఒకటి ఊడిపోయినట్లు సమాచారం. దీంతో ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్లు.. సురక్షితంగా దించారు. ఈ ఘటనను విమానయాన సంస్థ ధ్రువీకరించింది. విమానం సొంతశక్తితోనే –టె–ర్మినల్‌కు చేరుకుందని, ప్రయాణికులు సురక్షితంగా దిగారని వెల్లడించింది.

## కవిత యూటర్న్!

మొదటిపేజీ తరువాయి..

కవి తకు కీలకమైన సూచనలు చేసిన ట్లుగా తెలుస్తోంది. కొద్ది రోజులు నిదానంగా ఉండాలని, అన్నీ సర్దు కుంటాయని కవితకు తల్లి భరోసా ఇచ్చినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కల్వకుంట్ల కుటుంబంలో తీవ్ర విభేదాల వేళ కవిత ఇంటికి కేసీఆర్ భార్య శోభ వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిం ది.

## పెద్దన్న వస్తున్నారా!

మొదటిపేజీ తరువాయి..

భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు.

## వచ్చే ఎన్నికల్లో గెలవలేం!

మొదటిపేజీ తరువాయి..

సందేహం వ్యక్తం చేయడం అందరినీ ఆశ్చర్యపరి చింది. మంత్రి వ్యాఖ్యలు విన్న ప్రజలు, అక్కడున్న కార్యకర్తలు షాక్‌కు గురయ్యారు.కొందరు సార్,అధికార పార్టీలో ఉన్నా రనే విషయం మర్చిపోయి మాట్లాడా రేమో?అని చెవులు కొరుక్కున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యాఖ్యలు ఎలాంటి ప్రభావం చూపు తాయో? దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో? అనేది ఆసక్తికరంగా మారింది.

## సినీఫక్కీలో దారి దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

ఏకంగా 40 లక్షల రూపాయలు దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనతా స్టీల్ షాప్ నుంచి రూ.40 లక్షల నగదు తీసుకుని వస్తున్న వ్యాపారుల కారు కదలికలను ముందుగానే గమనించిన నలుగురు దుండగులు మరో కారులో ఫాలో అయ్యారు. శంకర్‌పల్లి సమీపంలోని కొత్తపల్లి వద్ద అదును చూసుకున్న దుండగులు ఒక్కసారిగా స్టీల్ వ్యాపారి కారును ఢీకొట్టి, కారు అద్దాలు ధ్వంసం చేసి కత్తులు, బొమ్మ తుపాకీతో బెదిరించారు. ఇక, కారులో ఉన్న నగదు బ్యాగును బలవంతంగా లాక్కుని పరార్ అయ్యారు.

## డీజిల్‌లో ఐసోబుటనాల్

మొదటిపేజీ తరువాయి..

ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఈ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని, ఇథనాల్ వల్ల వాహ నాల ఇంజన్లు పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు.

## దశాబ్దకాలంలో మారనున్న రూపురేఖలు

మొదటిపేజీ తరువాయి..

చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# బొగ్గు బ్లాకులు సాధించకపోతే
# సింగరేణికి గడ్డుకాలం

- ఉప ముఖ్యమంత్రి భట్టి
- సామర్థ్యం, నైపుణ్యం కలిగిన కార్మికులు, అధికారులు ఉన్నారు : ఎన్.బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



బొగ్గు గనులు, ఇతర ఖనిజ గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం ఉంటుందని వేలం పాటలో సింగరేణి బొగ్గు గనులు పొందితే సింగరేణికి పూర్వ వైభవంతో పాటుగా రాష్ట్రానికి కూడా లాభదాయకం ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఇప్పటివరకు వేలం పాటలో సింగరేణి మొగ్గు చూపకపోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకుల తోపాటుగా అరవై వేల కోట్ల రూపాయాల రెవెన్యూ కోల్పోయిం ది అని అన్నారు. సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందా లని, అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు, సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి అని అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసే 40,000 మంది కార్మికులు, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్తు, సింగరేణి మనుగడ కోసం ఇకపై వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనా లని నిర్ణయించామని భట్టి ప్రకటించారు.సింగరేణిలో ప్రస్తుతం 38 గనులు ఉన్నాయని కానీ ఈ గనులలో బొగ్గు నిల్వలు తరిగిపోతూ ఉండటం వల్ల మరో ఐదేళ్లలో పది గనులు మూత పడనున్నట్లు తద్వారా ఎనిమిది వేల మంది ఉద్యోగులు అవసరానికి మించి ఉంటారన్నారు. వారి ఉద్యోగ భద్రత కోసం కొత్త గనులు అవసరమన్నారు.

**సింగరేణి గ్లోబల్ పేరుతో అంతర్జాతీయ ఖనిజ రంగలోకి ప్రవేశం**

కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థగా పరిమితం కాకుండా సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్తు, గ్రీన్ ఎనర్జీ రంగాలలో కూడా ప్రవేశిస్తుందని భట్టి వెల్లడించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేరిట సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటులో ముందుకు సాగుతోందన్నారు. నేడు దేశీయంగా కీలక ఖనిజాలకు ఎంతో డిమాండ్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం రంగం సిద్ధం చేసిందన్నారు. కర్ణాటకలో బంగారం రాగి అన్వేషణకు సింగరేణి కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరులోని దేవ దుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75% రుసుముతో అనుమ తులు సాధించిందని అన్వేషణ పనులకు త్వరలో శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు.

## ఓటు చోరీ కాదు..
## ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

మొదటిపేజీ తరువాయి..

ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు–న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీ–ఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. ఓటు– చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు.

## రైతు సమస్యలు
## ప్రస్తావిస్తే కేసులా

మొదటిపేజీ తరువాయి..

తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మేడారంలో ఆధునీకరణ పనులు

మొదటిపేజీ తరువాయి..



మహబూబా బాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ తో కలిసి మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఈ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ఎ÷–లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించారని, వచ్చే వారంలో ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి..

పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర,కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు రోడ్లు,ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు.



## వదిలే ప్రసక్తే లేదు

- సీబీఐకి కంప్లైంట్ చేస్తా! కవిత సంచలన ప్రకటన
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి
- కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ అని కీలక వ్యాఖ్యలు
- సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎంఎస్ గెలుపు ఖాయం
- గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కవితకు ఘన సత్కారం

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ – సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవితను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని కీలక ప్రకటన చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్య మేలుతోందని ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్‌పార్టీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి కాంట్రాక్ట్‌లో 25 శాతం అవినీతి జరుగుతోందని ఆరోపణలు చేశారు. దాంట్లో 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోందని అన్నారు. సింగరేణిలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్‌చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే తామే సీబీఐకి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని ప్రకటన చేశారు. త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్ఎంఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్‌లో గౌరవాధ్యక్షురాలిగా నన్ను ఎన్నుకున్నారు. మీరిచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీఇచ్చారు. 'టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదు. గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్ల వాపును చూసి బలుపు అనుకుంటున్నారు. నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంతా సీన్ లేదు. అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చింది. సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది. హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి. సింగరేణిలో పనిచేయడమంటేనే ఎంతో రిస్క్‌తో కూడుకున్నది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారు. అలాంటి వారికి మేము అండగా ఉంటామని కవిత భరోసా ఇచ్చారు.

## ప్రమాణ పూర్తిగా బాధ్యతల్లోకి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

మొదటిపేజీ తరువాయి..

సీఎంలు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు.ఆర్ఎస్ఎస్,జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది.1996లో తమిళనాడుబీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజులపాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## ధన్‌ఖడ్ కనిపించారు!

మొదటిపేజీ తరువాయి..

తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శనివారం
13.09.2025


## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాం ను కూడా పరిశీలించి, జిల్లా వేర్ హౌజ్ కు తరలించారు. ఈ తనిఖీలో ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, రమాదేవి, తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి ఎస్ పి నుండి అనిల్, టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




## పుల్లాయికుంట స్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన

### 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పుల్లాయికుంట స్మశాన వాటికలో మృతదేహాలను ఖననం చేయడానికి కొత్తగా నాలుగు ఓపెన్ బర్నింగ్ ప్లాట్ ఫారంలను ఏర్పాటు చేయిస్తున్నామని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.

శుక్రవారం రోజున 42 వడివిజన్లోని పుల్లాయికుంట స్మశాన వాటికలో నిర్మిస్తున్న ఓపెన్ బర్నింగ్ ప్లాట్ఫారం పనులను కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పరిశీలించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ పుల్లాయికుంట స్మశాన వాటికలో బర్నింగ్ ప్లాట్ఫారాలు లేక మృతదేహాలను ఖననం చేయడానికి సౌకర్యంగా లేకపోవడం వలన నూతనంగా నాలుగు ఓపెన్ బర్నింగ్ ప్లాట్ఫారాలను జి డబ్ల్యూ ఎం సి నిధుల ద్వారా నిర్మించడం జరుగుతున్నదని అన్నారు. ప్రజలు కాళ్లు కడుక్కోవడానికి, స్నానాలు చేయడానికి స్మశాన వాటిక మెయిన్ గేటు ప్రక్కన 10 నల్లాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మద్దెలకుంట స్మశాన వాటిక, ఆరెకటిక స్మశాన వాటిక లకు కూడా నిధులు మంజూరు అయ్యాయని త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మన డివిజన్లో ఉన్న పుల్లాయకుంట, మద్దెలకుంట, సగర, రజక స్మశాన వాటిక లలో కొత్తగా అంతర్గత సిసి రోడ్లను వేయడానికి ఎస్టిమేట్లు సిద్ధం చేయిస్తున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్మశాన వాటికల అభివృద్ధి పనులకు జి డబ్ల్యూ ఎం సి ద్వారా నిధులను మంజూరు చేయించిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి గార్లకు గుండు చందన పూర్ణచందర్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు.



## మరింత గొప్పగా దసరా ఉత్సవాలు నిర్వహించాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రతిసారి లాగానే ఈసారి కూడా వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో దసరా ఉత్సవాలను మరింత ఉత్సాహంగా గొప్పగా నిర్వహించాలని కమిటీ బాధ్యులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం కరీమాబాద్ ఆదర్శ ట్రస్ట్ భవన్లో ఉత్సవ కమిటీ సమావేశం అధ్యక్షులు నాగపూర సంజయ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కోశాధికారి మండ వెంకన్న ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు గత ఏడాది లాగా ఈసారి కూడా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, దామెరకొండ వెంకటేశ్వర్లు, ఓగిలిశెట్టి అనిల్ కుమార్, , కార్యదర్శులు పూదరి అజయ్, బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, సందీప్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## నేటి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్-12:**

జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవా సదన్ లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీపడి సత్వర న్యాయం పొందాలని, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పేర్కొన్నారు.

## జనసురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమం

- మీ ఇంటి వద్దకే బ్యాంక్ సేవలు
- ప్రభుత్వ పథకాలసేవలను వినియోగించుకోండి
- ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి
- ఎల్కతుర్తి బ్యాంక్ మేనేజర్ భూక్య దేవ్ సింగ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**





మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో శుక్రవారం రోజున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్కతుర్తి బ్రాంచ్ మేనేజర్ భూక్య దేవ్ సింగ్ ఆధ్వర్యంలో జన సురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చందాదారులుగా చేరితే వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ భూక్య దేవ్ సింగ్ మాట్లాడుతూ అటల్ పెన్షన్ యోజన పథకంలో 60 సంవత్సరాల వయస్సు తర్వాత నెలకు ?1,000 నుండి 25,000 వరకు కనీస హామీ పెన్షన్ వస్తుందని వివరించారు చందా దారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుంది అని తెలిపారు సబ్స్క్రైబర్ మరియు సబ్స్క్రైబర్ జీవిత భాగస్వామి ఇద్దరూ మరణించిన తర్వాత నామినీకి అందుతుందని 60 సంవత్సరాల వయస్సు వరకు సేకరించిన పెన్షన్ సంపద నామిని కి చెందుతుందని పేర్కొన్నారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో 18-40 సంవత్సరాల వయస్సు గల భారతీయ పౌరులకు వయస్సు ప్రమాణాలు మరణం మరియు శాశ్వత పూర్తి వైకల్యం విషయంలో 2 లక్షల ప్రమాద బీమా కవర్ శాశ్వత పాక్షిక వైకల్యానికి 21 లక్షల బీమా కవర్ లభిస్తుందని అన్నారు మరో పథకమైన ప్రధానమంత్రి యోజన జీవన్ జ్యోతి కింద భారతదేశంలో23.84 కోట్ల నమోదులు జరిగాయని ఈ ప్రీమియం ద్వారా 2 లక్షల సరసమైన జీవిత బీమా కవర్ లభిస్తుందని వార్షిక ప్రీమియం సంవత్సరానికి 2436 చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు ఈ పథకానికి అర్హులుగా 18-50 సంవత్సరాల వయస్సు గల భారతీయ పౌరులుగా ఉండాలని పేర్కొన్నారు మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రతి గ్రామానికి మీ ఇంటి వద్దకే వచ్చి బ్యాంక్ సేవలను అందిస్తామని అన్నారు ఆన్లైన్ ద్వారా మోసాలు జరుగుతున్నాయని ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని పేర్కొన్న వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**




శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు " ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనిఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు.

డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు.రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు.వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న 44మంది నంద్యాల వాసులు

### తమవారిని రప్పించాలంటూ మంత్రి ఫరూఖ్‌కు వినతి

### వెంటనే అధికారులతో మాట్లాడిన మంత్రి ఫరూక్

**నంద్యాల,సెప్టెంబర్12నీలగిరి వార్త ప్రతినిధి**

నేపాల్‌లో 'జెన్‌జీ' ఉద్యమం తీవ్ర ఉద్రిక్తతలు, విధ్వంసానికి దారి తీసింది.. నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ.. అక్కడ చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుండగా.. ఈ సమయంలో.. ఏపీకి చెందిన మరో 44మంది టూరిస్టులు అక్కడ చిక్కుకున్న వార్తలు కలవరపెడుతున్నాయి.. నంద్యాల నుండి ముక్తినాథ్ యాత్రకు వెళ్లి , నేపాల్ లో చిక్కుకున్నారు 44 మంది యాత్రికుల బృందం.. దీంతో, మంత్రి ఫారూఖ్ ను యాత్రికుల కుటుంబ సభ్యులు ఆశ్రయించారు.. వెంటనే హోంమంత్రి అనిత , జిల్లా కలెక్టర్ రాజకుమారితో మాట్లాడిన మంత్రి ఫరూక్.. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.. ఇక, 14వ తేదీన యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు- చేశారు కలెక్టర్ రాజకుమారి.. అయితే, షోలే ట్రావెల్స్ ద్వారా 3వ తేదీన 12 రోజుల ముక్తినాథ్ యాత్రకు బయలుదేరి వెళ్లింది 44 మంది భక్తుల బృందం.. ఈ టీమ్‌లో నంద్యాల, కర్నూలు, ప్రొద్దుటూరు, పోరుమావిళ్ల, సున్నిపెంటవాసులు ఉన్నట్టుగా చెబుతున్నారు.. నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో.. రాజధాని ఖాట్మాండ్ లో రెండు రోజులుగా రూమ్‌లకే పరిమితమయ్యారు యాత్రకులు.. మొత్తంగా మంత్రి ఫారూఖ్ చొరవతో యాత్రికులను రప్పించడానికి ఏర్పాట్లు- జరుగుతున్నాయి.. రేపు ఖాట్మాండ్ నుండి నేపాల్ - ఇండియా సరిహద్దుల్లోని భైరవ్ ప్రాంతానికి విమానంలో బయలుదేరనున్నారు యాత్రికులు.. అక్కడినుండి వోల్వా బస్సులో యూపీలోని గోరకపూర్ కు , అక్కడి నుండి విమానంలో హైదరాబాద్ కు వస్తారు.. ఈ నెల 14వ తేదీ సాయంత్రం హైదరాబాద్ చేరుకోనుంది యాత్రికుల బృందం.. యాత్రికులు క్షేమంగా ఉన్నారని , కుటుంబ సభ్యులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఫరూఖ్ అన్నారు ..

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్12:**

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !

ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కోక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ద రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

# సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

## దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి

### ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్12నీలగిరి వార్త ప్రతినిధి**

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. గతేడాది సెప్టెంబర్ 12 మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో గతించారు. కానీసీతారం మాత్రం అనూహ్యంగా మరణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ద రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్ధాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ధ ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు.ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని చెప్పారు.



భారత్–అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయం. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వాణం.

# జిల్లాల్లో కదులుతున్న బిఆర్‌ఎస్ పునాదులు ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు

**హైదరాబాద్,సెప్టెంబర్12నీలగిరి వార్త ప్రతినిధి**

పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్‌ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకోణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసులకు సంబంధించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది.

నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయిలో నేతలు అపసోపాలు పడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బిఆర్‌ఎస్ పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండోశ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బిఆర్‌ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారిలో బిఆర్‌ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది.ఈ నేపథ్యంలోనే పలువురు బిఆర్‌ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరి లక్ష్యంగా తన అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో జరుగుతుందన్న ప్రచారం మాత్రం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతో పాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం.పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని ఆయన అనుచరులు వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు. ఇకపోతే అవినీతి కేసుల్లో కెటిఆర్, హరీష్ రావులు అరెస్ట్ అయితే పరిస్థితి మరింత తారుమారు కావచ్చు.

# సాగు విస్తీర్ణంపై దెబ్బకొట్టిన వానలు యూరియా కష్టాలతో రైతుల కుదేలు

**నిజామాబాద్,సెప్టెంబరు12నీలగిరి వార్త ప్రతినిధి**

జిల్లాలో ఈ వానకాలంలో అత్యధికంగా వరిసాగు చేశారని అధికారులు తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. అయతే ఇటీవలి వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు జల్లాయి. అనేక ప్రాంతాల్ల వరినీట మునిగింది. దీనికితోడు యూరియా కొరత కూడా రైతులను వేధిస్తోంది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ చేయలేదు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. దీనికితోడు ఇటీవల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంటలు నీట మునిగాయి. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రంలక్ష్యం చేరలేదని అంటున్నారు లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు.జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 22వేల ఎకరాల్లో చేశారని అంటున్నారు. .జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరపున చేశామన్నారు. శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగా నికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# విశాఖవాసుల కొంగుబంగారం కనకమహాలక్ష్మి అమ్మవారు

**విశాఖపట్టణం,సెప్టెంబర్12నీలగిరి వార్త ప్రతినిధి**



శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యం గల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం.

కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మ వారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యభాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీంతో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిందన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు అమ్మవారికి ఇతోధికంగా పూజలు చేయడం ప్రారంభించారు. కాగా, ఈ గుడికి పైకప్పు కట్టడానికి జరిగిన ప్రయత్నాలు సఫలం కాలేదు. అంటే అమ్మకు అది ఇష్టం లేదని గ్రహించి ఆ తర్వాత ఆ ప్రయత్నాలను విరమించారు. అమ్మ సకల జనులకు అందు బాటులో ఉంటుంది. కనుకనే పూజలు చేసుకోవడానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నివేదించి సేవించుకొనే సంప్రదాయం ఉంది. ముఖ్యంగా స్త్రీలు అమ్మను ఐదవతనాన్ని ఇనుమడింప జేసే దేవతామూర్తిగా భావిస్తారు.

# స్వదేశీ జాగరణ్ మంచ్ వికారాబాద్ జిల్లా కమిటీ ప్రకటన

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ రోజు వికారాబాద్ జిల్లా స్వదేశీ జాగరణ్ మంచ్ కమిటీనీ ప్రకటించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాలమూరు విభాగ్ సహ కార్యవాహ కేరెళ్ళి అనంత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా భానూరు మహేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ గా ఎం.సుజాత,పర్యావరణ ప్రముఖ్ ఎల్.మహేందర్ రెడ్డి,ప్రచార ప్రముఖ్ యూ.ప్రేమ్ కుమార్. కో కన్వీనర్లు గా కె.వెంకట్ -వికారాబాద్, ఈ.ఆంజనేయులు-పరిగి,శివశంకర్-తాండూర్,భానుప్రకాష్ లొంటే-కొడంగల్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో కన్వీనర్ ఈశ్వర్ జీ,పాలమూర్ విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,విభాగ్ కుటుంబ ప్రబోధక్ ఎలకంటి పురుషోత్తం,వికారాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఈ.సురేష్ గౌడ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ కోస్గి కృష్ణ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళికతో విధులు నిర్వహించాలి

## - తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 12 :**

ప్రణాళికతో విధులు నిర్వహించాలి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ యాదగిరి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశనికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.మంచినీటి సరఫరా, వీధి ద్వీపాలు, చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థపై ఆరా తీశారు.అవసరాలను దృష్టిలో ఉంచుకొని చెత్త సేకరణ కొరకై వాహనాలను అవసరమైన మరమత్తులు చేయాలని కమీషనర్ కు సూచించారు.సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుండి వస్తున్న ఆదరణ, పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి వార్డు ఆఫీసర్ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు వార్డు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలపై పూర్తి అవగాహనతో ఉండాలని వార్డ్ ఆఫీసర్ లకు సూచించారు.వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు.

ఈ సమావేశంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ రవిగౌడ్, మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ స్వప్న పరిమల్, తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అమరవీరులకు జోహార్లు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1946 జూలై 14న ప్రారంభమై

చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం1951 వరకు సాగింది

సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**

మునగాల: భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ నేలమరి గ్రామశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకలి విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి నిజాం పోలీస్ రజాకార్లు, నెహ్రు సైన్య%శీ% కాల్పులకు 1949 డిసెంబర్ 30న అమరుడైన కామ్రేడ్ యంగలి పాపయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగరేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, మునగాల పరగణ ప్రాంతంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చారిత్రాత్మకమైనది వారు అన్నారు ఈ పోరాటం ఈ కరుడుగట్టిన భూస్వామ్య దోపిడీ దౌష్ట్యానికి నాటి హైదరాబాదు పాలకుడైన నిజాం రాజరిక పాలనకు మూడ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగింది ఈ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు వీరకిషోరాలు బలైయ్యారని 3వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు నిర్మించారని 10 లక్షల ఎకరాల భూమిని వ్యవసాయ కూలీలకు భూమిలేని,పేద రైతులకు పంచి పెట్టారని ఈ పోరాట ఫలితంగా వెట్టిచాకిరి విధానం రద్దు అయిందని అన్నారు.

ఇవ్వాలా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని హిందూ ముస్లిం ప్రజల మధ్య చిచ్చు పెట్టి మత రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశ్ ముఖ్ లకు, దొరలు బడా భూస్వాముల దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిజాం నవాబ్ రజాకార్లకు, విసునూరు రామచంద్రారెడ్డి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,ఈవ్యవసాయకార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు రామ్ చరణ్, మహిళాసంఘం జిల్లా కమిటీసభ్యులు బి మంగమ్మ, సిపిఎం మండల కమిటీ సభ్యులు బి ఉపేందర్ ఎం గోపయ్య పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కె కోటయ్య, బి సుందరయ్య, బి రాములు, కె ఈదయ్య, రమణయ్య, వెంకటేశ్వర్లు,సికిందర్, షేక్ నబి, నాగమణి, రజిత, సత్యమని, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# అహ్మద్‌గూడా డబుల్ బెడ్‌రూమ్ (డిగ్నిటీ హౌసింగ్ కాలనీ)

## కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగింది

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 12, 2025:**

అహ్మద్‌గూడాలోని డబుల్ బెడ్‌రూమ్ (డిగ్నిటీ హౌసింగ్ కాలనీ) కో-ఆపరేటివ్ సొసైటీలో జరిగిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా, సజావుగా సాగింది. ఈ సొసైటీ, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించే ప్రభుత్వ పథకంలో భాగంగా ఏర్పడినది, ఇక్కడి నివాసులు కలిసి పనిచేసి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు.

ముఖ్యంగా, 30వ బ్లాక్‌కు చెందిన 9 మంది నివాసులు కలిసికట్టుగా నామినేషన్ పత్రాలు సమర్పించడం అందరినీ ఆకటుకుంది. "ఇది నిజమైన ఐకమత్యం యొక్క చిహ్నం. ఇలాంటి దృశ్యాలు మన కాలనీలో ఎక్కువగా కనిపించాలి" అని ఒక స్థానికుడు చెప్పుకొచ్చాడు. ఈ సందర్భంగా 30వ బ్లాక్ సభ్యులు మాట్లాడుతూ, "మేము కలిసి కట్టుగా ఉండి, మన బ్లాక్ అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాం. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నిస్వార్థంగా పని చేస్తామని లబ్ధిదారులు అందరికి జవాబు దారిగా ఉంటూ రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యాలు మెరుగుపరచడం, పిల్లల విద్య, మహిళల భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలనేది మా లక్ష్యం" అని తెలిపారు. ఈ ఐక్యత ద్వారా సొసైటీలోని ఇతర బ్లాక్‌లు కూడా ప్రేరణ పొందినట్టుగా కనిపిస్తోంది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఘర్షణలు లేకపోవడం, అధికారుల సహకారంతో సరళంగా సాగడం కూడా ప్రశంసనీయం. ఈ యొక్క కార్యక్రమంలో, మేరీ, సీత, షహీదా బేగం,లత, రేణుక, జంగిలి సువర్ణ, స్వప్న, మమత, సంతోషి, సుశీల, అలాగే బ్లాక్ సబ్బులు అందరూ పాల్గొన్నారు



# మృతుని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

## - చెక్కును అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 12 :**

మృతుని కుటుంబానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేశారు. తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో దిడ్డి వాగు దాటుతుండగా గల్లంతై, మృతి చెందిన మొగులప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణమే బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. దిడ్డివాగుపై వర్షకాలంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతో చిట్టినాడ్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించి బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించే విధంగా చూడాలని ఫ్యాక్టరీ నిర్వాహకులను ఎమ్మెల్యే ఆదేశించారు. మల్కాపూర్ నుండి సంగెంకలాన్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ఈ రోడ్డు పనులు పూర్తి అయితే సంగెంకలాన్ గ్రామంలో ఉన్న రెండు వాగులకు బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి చిట్టినాడ్ ఫ్యాక్టరీలో ఉద్యోగంతో పాటు ప్రభుత్వం నుండి రైతుభీమా, తక్షణమే ఇందిరమ్మ ఇళ్ళు కూడా మంజూరు చేస్తామని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంబడి డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులతో పాటు సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నాగోల్ పి.బి.ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా ఫ్యాషన్ ఫైల్స్ ఎగ్జిబిషన్(దసరా ఎడిషన్)

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

నాగోల్ డివిజన్ పి.బి.ఆర్ కన్వెన్షన్ లో ఫ్యాషన్ ఫైల్స్ ఎగ్జిబిషన్(దసరా ఎడిషన్) పేరుతో ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను శుక్రవారం నిర్వాహకురాలు వినీషా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగోల్ లో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వారు ఇలాంటి ఎగ్జిబిషన్లు మరిన్ని ప్రాంతాలలో నిర్వహించి, వ్యాపార రంగంలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు వినీషా మాట్లాడుతూ.. నాగోల్ పిబిఆర్ కన్వెన్షన్ లో ఫ్యాషన్ ఫైల్స్ పేరుతో ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేసి స్థానికులకు అవసరమైన పలు రకాల వస్త్రాలు, దుస్తులు, వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో హ్యాండ్లూమ్, గోల్డెన్ డైమండ్స్, డిజైనర్ బోటిక్స్, హెూమ్ డెకర్, ఫ్యాషన్ జ్యువెలరీ, ఎలక్ట్రానిక్స్, హెూం మేడ్ స్నాక్స్, స్టేషనరీ, కిడ్స్ వేర్, మెన్స్ వేర్, హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ ఇలా పలు రకాల వస్తువులతో దాదాపు 100 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో స్థానికులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అహ్మద్ గూడ రెండు పడకల హౌసింగ్ సొసైటీ 29వ బ్లాక్ లో ముగిసిన నామినేషన్ల ఘట్టం

బ్లాక్ లో 9 మంది సభ్యులే నామినేషన్ వేయడంతో ,

దాదాపుగా ఏకగ్రీవం అయ్యే అవకాశం

సొసైటీ నిబంధనలకు కట్టుబడి పని చేస్తాం: నూతన కమిటీ స్పష్టీకరణ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

మేడ్చల్ నియోజకవర్గం, అహ్మద్ గూడ రెండు పడకల హౌసింగ్ సొసైటీలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వారు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఫేస్ టు 29 బ్లాక్ లో అధికారులు, లబ్ధిదారుల సమక్షంలో 9 మందే సభ్యులు నామినేషన్ దాఖలు చేయడంతో, ఎన్నికలు దాదాపు పోటీ లేకుండా ఏకగ్రీవం కావచ్చు అని బ్లాక్ ప్రతినిధిలు తెలిపారు. సుల్తానా బేగం, బి.శాంతి, మంజుల, మసరత్ ఫాతిమా, జీ. విజయశ్రీ , ఎల్. స్వర్ణలత, వి. అంజమ్మ , డి. శిరీష , శివాని నామినే వేసిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బ్లాక్ ప్రతినిధులు రుద్రాచారి , శ్యామ్ , కుమ్మరి రాజు, రమేష్ ,చిన్న , ఏసుదాస్, యూసఫ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ నేత మాతృమూర్తి దినకర్మ వేడుకలు

## - హాజరైన ఎంపీ, ప్రభుత్వ చీఫ్ వీఫ్, నేతలు

**తాండూరు, సెప్టెంబర్ 12 :**



వికారాబాద్ జిల్లా బిజెపి ఎన్నికల కన్వీనర్, యాలాల మండల మాజీ ఎంపీపీ బాలేష్ గుప్త మాతృమూర్తి తాళ్లపల్లి సరోజనమ్మ దినకర్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని వాసవి కాలనీలో దినకర్మ వేడుకలను నిర్వహించారు. తాళ్లపల్లి సరోజనమ్మ ఫొటోకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుమారులైన బాలేశ్వర్ గుప్తా, ప్రకాష్ గుప్తా, రాఘవేందర్ గుప్తాలను పరామర్శించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డీ,ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సాయి రెడ్డీ, మాజీ జిల్లా అధ్యక్షులు మాధవ్ రెడ్డీ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, విజయ భాస్కర్ రెడ్డీ, కృష్ణ ముదిరాజ్, సుదర్శన్ గౌడ్, కరణం పురుషోత్తం రావు, సిద్రాల శ్రీనివాస్, విట్టల్ నాయక్, నాగారంమల్లేశం, రజిని, భద్రశ్వర్, శివకుమార్, రమ్యా నాయక్, మాజీ మండలం అధ్యక్షులు శేఖపురం ఆంజనేయులు, సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర బి సి కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్, రవీందర్ రెడ్డి, రాములు, చిట్టి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రేశ్వర స్వామి దేవాలయం సందర్శించిన ఎమ్మెల్యే

**తాండూరు, సెప్టెంబర్ 12 :**

భద్రేశ్వర స్వామి దేవాలయంలో అభివృద్ధి పనులను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిశీలన చేశారు. శుక్రవారం దేవాలయం ప్రాంతాన్ని సందర్శించి పరిశీలన చేశారు. దేవాలయం ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడితే వ్యాపారులకు, దేవాలయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసం గా ప్రారంభమైన కేరళ అర్బన్ కాన్ క్లేవ్- 2025 సదస్సు

కేరళ రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న నగర మేయర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కేరళ అర్బన్ పాలసీ 2025-50 లో భాగం గా "ఆకాంక్షించే నగరాలు, అభివృద్ధి చెందుతున్న సమాజాలు" అనే అంశంపై కేరళ రాష్ట్రం తొలి సారి అర్బన్ కాన్ క్లేవ్ - 2025 పేరు తో ఏర్పాటు చేసిన సదస్సు శుక్రవారం కొచ్చి లోని బోల్గట్టిలోని గ్రాండ్ హయత్ లో అట్టహాసం గా ప్రారంభమైంది.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కేరళ రాష్ట్ర పరిశ్రమలు న్యాయశాఖ మంత్రి రాజీవ్, కేరళ స్థానిక సుపరిపాలన సంస్థలు, ఎక్సైజ్ శాఖ మంత్రి రాజేష్, కేరళ ఆర్థిక శాఖ మంత్రి కే. ఎన్.బాలగోపాల్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. సదస్సు రెండవ రోజు శనివారం నాడు నిర్వహించే కార్యక్రమం లో మేయర్ నగరం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించనున్నారు.



# కార్పొరేట్ శక్తుల మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయి

**మాజీ మంత్రి , సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**ఘనంగా జ్యుయలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వ్యాపారంగంలో కార్పొరేట్ శక్తుల ప్రవేశంతో చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని,స్థానికంగా చిన్నచిన్న దుకాణాలు పెట్టుకున్న వాళ్ళు ఆర్థికంగా నష్టపోతున్నారని కాబట్టి ప్రజలు చిన్న దుకాణాలను ఆదరించి వారి వద్దనే వస్తువులు కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి రెడ్డి అన్నారు. సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమని ఆయన అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ గార్డెన్స్ లో జరిగిన జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ మరియు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక వ్యాపార సంఘాలు ఉద్యోగ సంఘాలలో ఏకగ్రీవం కావాలని వీటిలో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు. తాను మంత్రిగా పనిచేసినప్పుడు కూడా ఏనాడు అసోసియేషన్ల ఎన్నికలలో జోక్యం చేసుకోలేదని ఆయన అన్నారు. ఈనాడు ప్రపంచీకరణ కార్పొరేట్ శక్తుల ప్రవేశం మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆయన అన్నారు. పాల వ్యాపారం, కూరగాయల వ్యాపారం, హెయిర్ కటింగ్ సెలూన్లు వంటి చిన్న చిన్న వ్యాపారాలలో కూడా నేడు పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు చొరబడుతున్నారని, ఇది పేదలు, మద్య తరగతి వారు ఎక్కువగా వుండే భారత్ వంటి దేశాలకు ప్రమాదకరమని ఆయన అన్నారు. మనదేశంలో చిన్న





వ్యాపారస్తులు మంచిగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. కార్పొరేట్ శక్తుల మూలంగా కులవృత్తులు దెబ్బతింటున్నాయని ప్రపంచీకరణ ఆర్థిక విధానాల మూలంగా మొదట చేనేతరంగం దెబ్బతిన్నదని, తర్వాత వ్యవసాయ రంగ దెబ్బతిన్నదని, చిన్న చిన్న రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా జరిగే నిరసనలకు తాను మద్దతిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.. సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినియోగదారులకు నాణ్యతగల మెరుగైన సేవలు అందజేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన జ్యుయలరీ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులను పలువురు ప్రముఖులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉంద్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజి వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజి గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు , పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, ఉప్పల ఆనంద్ , అంతటి రాములు, గుణగంటి రాములు, పలువురు మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జువెలరీ అసోసియేషన్ కోశాధికారి బూర్లె మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మ మన్నెం సింహాద్రి యాదవ్, సభ్యులు పాల్గొన్నారు.

## "నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ "కొల్లూరి ని సన్మానించిన" సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామం లో గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. నివాసం లో. ఆయన ఆధ్వర్యంలో కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లూరి వెంకటేశ్వర్లు, పని నిమిత్తం గ్రామానికివచ్చిన సందర్భంగా తమఇంటికి ఆహ్వానించి.ఘనంగా సన్మానించారు,ఈసందర్భంగా డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, వెంకటేశ్వర్లు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని అలాగే ఇటీవల. తన ఆటోలో.ఎక్కిన ఒక వృద్ధ మహిళ. బ్యాంకు లో. తన వద్ద ఉన్న కొంత నగదు ను. డిపాజిట్ చేద్దామని. ఒక ప్రయివేటు బ్యాంకు వద్ద దిగి. తనతో తెచ్చిన బ్యాగ్ ను ఆటోలో మర్చిపోవడం జరిగింది. తదుపరి తన ఆటోలో ఇతర ప్రయాణికులను ఎక్కించుకునే క్రమంలో. వెనుతిరిగి చూసిన. ఆటో డ్రైవర్ సదరు వృద్ధ మహిళ దిగిన బ్యాంకు వద్ద కు వెళ్లి ఆమెను గుర్తించి ఆ బ్యాగ్ ను తిరిగి ఆమె కు ఇవ్వడం జరిగింది అని అందులో ఒకలక్షరూపాయల నగదు రెండున్నర తులాల బంగారం ఆ మహిళ కు అప్పచెప్పి తన నీతి నిజాయితీ నిబద్ధత ను చాటుకున్నారు అని. నేడు. ప్రతి ఒక్కరూ స్వార్థంతో.ఇతరులను. మోసగించిఅక్రమంగా అన్యాయం గాఆస్తులు సంపాదించుకుంటున్న నేపథ్యంలో. మానవతా విలువలకు తిలోదకాలు ఇస్తూ. సొంత వారిని. నమ్మిన వారిని నట్టేట ముంచే ప్రస్తుత సమాజంలో.ఆటోనడుపుతూ జీవనం సాగిస్తున్న.సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి అయినా. ఇతరుల సొమ్ము కు ఆశపడకుండా,తనకష్టంతో సంపాదించి న. సొమ్ముతో నే బతకాలన్న. వెంకటేశ్వర్లు,లాంటి వారి ని. ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలిఅని,ఇలాంటివారిని చూసైనా.మిగిలినవారు మారాలని.ఇలాంటివారిని గుర్తించి.వారికి. తగినతోడ్పాటు అందించాలనిఅన్నారు,

ఈకార్యక్రమంలో. బారి లక్ష్మయ్య,చెర్వుపల్లి లింగయ్య, వీరబోయిన వీరస్వామి,వేముల రామయ్య, బొమ్మ యలమంచయ్య,బుద్ధి సాయి, అల్లి వెంకటేష్. తోట గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**

మునగాల:మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో సిపిఐఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గర కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి నిర్వహించరూఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించినారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా మండల కమిటీ సభ్యులు వీరబోయినవెంకన్న వెంపటి బ్రహ్మం ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీశాఖ కార్యదర్శులు భూతం వెంకన్న దైద సైదులు పార్టీ సభ్యులు కోడి వెంకన్న అమర గాని కనకయ్య, షేక్ ఖాదర్, వెంపటి వెంకన్న,షేక్ నబి సాహెబ్, ఖతిజాబేగం, తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ మండలానికి ఐదు పాగింగ్ మిషన్లు మంజూరు

**గ్రామ సెక్రెటరీలకు అందజేసిన ఎంపీడీవో డానియల్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో దోమల నివారణకై పాగింగ్ మిషన్లను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఐదు ఫాగింగ్ మిషన్లను సరఫరా చేశారు. ఈ సందర్భంగా మండలంలోని సూర్య తండ, మంగలోని బాయ్, ముదిగొండ ,మర్రి చెట్టు తండా, పాత్లావత్ తాండ, గాను మంజూరైన వాటిని శుక్రవారం దేవరకొండ ఎంపీడీవో డానియల్ గ్రామ సెక్రెటరీ అందించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీలో దోమల నివారణకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పద్మ ,పూర్ణచందర్, సతీష్, కీర్తి, కార్యాలయ సిబ్బంది నేనావత్ లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో ఆధునిక రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్, 12 సెప్టెంబర్ 2025:మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో అత్యాధునిక రిహాబిలిటేషన్ సెంటర్‌ను హనుమకొండ వెస్ట్ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ గారు ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఆధునిక సౌకర్యాలు వరంగల్‌లో అందుబాటులో ఉండటం వల్ల, ఇకపై పేషెంట్లు మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన రిహాబిలిటేషన్ సేవలు పొందగలరని పేర్కొన్నారు.

ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పేషెంట్లను పరామర్శించి, మెడికవర్ వైద్యులు అందిస్తున్న అంకితభావ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా రిహాబిలిటేషన్ సెంటర్ హెడ్ శ్రీమతి నమ్రత మాట్లాడుతూ, వరంగల్ ప్రజలకు ప్రపంచ స్థాయి రిహాబిలిటేషన్ సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.డాక్టర్ షఫీ (కార్డియాలజిస్ట్), డాక్టర్ కస్తూరి ప్రమీల (గైనకాలజిస్ట్), డాక్టర్ దీపక్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్) లు మాట్లాడుతూ, సెంటర్‌లో లభ్యమయ్యే ఆధునిక ఫిజియోథెరపీ, కార్డియాక్ కేర్, న్యూరో కేర్, పోస్ట్-సర్జికల్ కేర్ వంటి సౌకర్యాల వివరాలు తెలిపారు.ఆసుపత్రి విజన్ సేవలు వరంగల్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన చికిత్స అందించాలనే లక్ష్యంతో మెడికవర్ హాస్పిటల్ ఈ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించింది.ఈ సెంటర్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు, ఫిజియోథెరపిస్టులు, 24 గంటల నర్సింగ్ సేవలు లభిస్తాయి. కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, న్యూరాలజీ న్యూరోసర్జరీ, పుల్మనాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్స్, ఆంకాలజీ, ప్యాలియేటివ్ కేర్ వంటి విభాగాల్లో రిహాబిలిటేషన్ ప్రాధాన్యతను వైద్యులు వివరించారు. ఈ సేవలు రోగుల రికవరీని వేగవంతం చేయడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికీ దోహదపడతాయి.హోం హెల్త్‌కేర్ సేవల ప్రారంభం:అదనంగా, మెడికవర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ హోం హెల్త్‌కేర్ సేవలను కూడా ప్రారంభించింది. దీని ద్వారా పేషెంట్లు తమ ఇళ్లలోనే ల్యాబ్ సేవలు, ఫిజియోథెరపీ, నర్సింగ్, డాక్టర్ కన్సల్టేషన్‌లను పొందవచ్చు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన కీర్తిశేషులు అబితా బేగం మూడవ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మధ్యాహ్నం భోజనం అందించారు. ఈ సందర్భంగా వృద్ధులు కీర్తిశేషులు అబిదా బేగం ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అన్నదానాలను మించిన దానం మరొకటి లేదని గతించిన వారి జ్ఞాపకాలతో సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని వారి కుటుంబ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ మేనేజర్ పగిడిమర్రి జానకి వృద్ధులు తదితరులు ఉన్నారు.



## గెల్లి అప్పారావు సేవలు మరువలేనివి

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

ప్రముఖ రైస్ మిల్లర్ వ్యాపారవేత్త, హుజూర్ నగర్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గెల్లి అప్పారావు అనారోగ్యంతో మృతి చెందారు.వారి మరణం మిల్లర్స్ అసోసియేషన్‌కు తీరని లోటు అని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు.

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో శుక్రవారం గెల్లి అప్పారావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం రోషపతి మాట్లాడుతూ గెల్లి అప్పారావు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా,సుదీర్ఘకాలం కార్యవర్గ సభ్యుడిగా పనిచేసి కార్మిక వర్గ సమస్యలపై చర్చలు జరిపి పరిష్కారాలు,పరిష్కార మార్గాన్ని చూపారని గుర్తుచేశారు. ఆయనతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్నానని తెలిపారు శీతల రోషపతి.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా కోడలు గెల్లి అర్చన రవి పనిచేసిన విషయం ప్రస్తావిస్తూ,ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన అర్చన హుజూర్ నగర్ చరిత్రలో విశేష స్థానాన్ని సంపాదించారని రోషపతి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి,రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న,వీరబాబు,రాము,హుజూర్ నగర్ ప్రముఖులు,రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బూరుగడ్డ ఆలయం లో గోమాత పూజ

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...**

శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో శుక్రవారం ఉదయం కుంకుమ పూజ కార్యక్రమం జరిగినది. అనంతరం దేవాలయంలో గోపూజ కార్యక్రమం , ఘనంగా నిర్వహించారు. గోపూజ కు సహకరించిన భక్తులు ములుగు భాస్కర్ వీణ దంపతులు,జూలకంటి ఉపేందర్ మమతా దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు సత్యనారాయణ. సురభి సైదులు. వెంకన్న. గూడెపు బ్రహ్మం. వీరస్వామి. సైదులు. మరియు అనసూర్యమ్మ. పుష్పలత. అరుణమ్మ. శాంతమ్మ. భవాని. పద్మ. కరుణ. ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు,




## యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో "ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో 50 కేజీల రైస్ అరటిపండ్లు పంపిణీ"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధాశ్రమంలో ఉంటున్న వృద్ధుల కొరకు నడిగూడెం మండల కేంద్రానికి చెందిన యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఒక ట్రే అరటి పండ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు తంగేళ్ల లింగయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు మండవ అనిల్, దనాచారి, శ్రీరాముల అజయ్, తంగేళ్ల మహేష్ రెడ్డిపల్లి రామకృష్ణ, మేరే రంగయ్య, మేరే ధనయ్య, చేకూరి కార్తీక్, శ్రీరాముల శ్రావణ్, మేకపోతుల శ్రీకాంత్, శ్రీరాముల ఈశ్వర్, పారపల్లి నాగేశ్వరరావు, మండవ విజయ్, మల్లికంటి శ్రీహరి, బీరవెల్లి తరుణ్ రెడ్డి, శ్రీరాముల నవీన్, జంపాల అనిల్, తంగేళ్ల కౌశిక్, బీరవెల్లి అభినవరెడ్డి, పారేపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రైతన్నలకు యూరియా అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

**బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**



మునగాల:తెలంగాణరాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ విమర్శించారు. ఎన్నో వ్యయప్రయాసలను తట్టుకొని రైతాంగం సాగు చేస్తున్న పంటలకు తక్షణావసరమైన యూరియాను అందించలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. ప్రతిరోజూ సొసైటీల ముందు రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని క్యూలు కట్టి మహిళా రైతులు సైతం పడుతున్న అవస్థలను చూస్తూ కూడా అమాత్యులు, అధికారులు స్పందించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేసారు. సాగుకు అదను దాటుతున్నా రైతులకు యూరియాను అందజేయలేక పోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి ఇద్దరూ తరచూ తాము రైతు బిడ్డలమని రాగాలు తీస్తుంటారని, అందుకైనా తక్షణమే రైతాంగానికి అవసరమైన యూరియాని అందించడంపై దృష్టి సారించాలని డిమాండ్ చేసారు.

## మండలకేంద్రంలో ఏడుగురు గ్రామ పాలన అధికారుల నియామకం, తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ తహసిల్దార్ సరిత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 12**

మునగాల:మండలంలోని రెవెన్యూ గ్రామాలవారిగా నూతనంగా నియామకమైన గ్రామ పాలనఅధికారులు(జిపిఓ) లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు స్థానిక తహసీల్దార్ సరిత తెలిపారు, మండలానికి ఏడుగురు గ్రామపాలన అధికారులు జిల్లాకలెక్టర్ ఆదేశానుసారం నియామకం కాగా వారికి రెవెన్యూ గ్రామాలవారీగా బాధ్యతలు అప్పగించినట్లు ఆమె తెలిపారు, పి పాపయ్య, గణపవరం కొక్కిరేణి, ఎస్ కే బాలసైదా, మాధవరం నేలమర్రి, వి రవితేజ, ఆకుపాముల, పి గోపీనాథ్, బరకత్ గూడెం, బి జానకిరాములు, మునగాల, డి పద్మ తాడువాయి, కలకోవ, ఎస్ఎంపేట, ఎం అనంతయ్య రేపాల గ్రామ పాలనఅధికారులుగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు, ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ నాపరాజు రామారావు, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



## 14న ఎన్డీఏ,సిడిఎస్ పరీక్ష

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ( ఎన్డీఏ ), కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ సర్వీసెస్( సీడీఎస్) పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఏర్పాటు చేసిన పలు పరీక్షా కేంద్రాలలో ఎన్డీఏ, సీడీఎస్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సిడిఎస్ పరీక్ష, వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో పరీక్ష జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. 14వ తేదీన ఉదయం 10 నుండి 12:30 వరకు ఎన్డీఏ మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష జరుగుతుందన్నారు. అదేవిధంగా అదే రోజున సిడిఎస్ పరీక్ష ఉదయం 9 నుండి 11:00 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, రెండో సెషన్ పరీక్ష మధ్యాహ్నం 12:30 నుండి 2:30 వరకు జరుగుతుందని, మూడో సెషన్ పరీక్ష సాయంత్రం 4:00 నుండి 6 గంటల వరకు జరుగుతుందన్నారు. సిడిఎస్ పరీక్ష కు 207 మంది, ఎన్డీఏ పరీక్షకు 410 రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులు కు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, వాటి పరిసరాల చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు శాఖ అధికారులు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పోస్టల్ శాఖ అధికారి శ్రీనివాస్, పింగిలి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్12నీలగిరి వార్త ప్రతినిది**

రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఓటు చోరీ కాదు..ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి రాహుల్‌కు కెటిఆర్ గట్టి సవాల్

**హైదరాబాద్,సెప్టెంబర్12నీలగిరి వార్త ప్రతినిది**

బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు–న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీ–ఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. ఓటు– చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు

## సూర్య తండలో పాగింగ్ నిర్వహించిన ఎంపీడీవో డేనియల్

గ్రామస్తులతో రాత్రి 7 గంటలకు గ్రామ పంచాయతీలో ఫాగింగ్

దోమల నివారణకు పాగింగ్ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన వాకింగ్ మిషన్ దేవరకొండ ఎంపీడీవో డానియల్ శుక్రవారం మండలంలోని సూర్య తండాలో సాయంత్రం ఏడు గంటలకు గ్రామ కార్యదర్శి తో పాటు గ్రామస్తులతో కలిసి మల్టీ పర్పస్ వర్కర్స్ తో గ్రామంలో పాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్ దేవరకొండ మండలానికి ఐదు పాగింగ్ మిషన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.వీటిని మండలంలోని సూర్య తండా, పాత్లావత్ తండా(పి), ముదిగొండ, వైదోని వంపు, మర్రిచెట్టు తండా కు అందించామని తెలిపారు. వీటిని ఇతర గ్రామపంచాయతీలో విడతలవారీగా ఉపయోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పద్మ, సూర్య తండా గ్రామస్తుడు నేనావత్ లచ్చి రామ్ నాయక్ ,పాండు, రాజు, నేనావత్ శంకర్ , వర్షనాయక్, రాజు ,నరేందర్, వినోద్, కుమార్, కేశ్య నగేష్, మల్టీపర్పస్ వర్కర్స్ కిషన్, మణిపాల్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఓరియంటల్ ఇన్సూరెన్స్ 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థల్లో ఒకటైన ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79 వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్డులో గల ఓరియంటల్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 7 దశాబ్దాలుగా భారతదేశంలో భీమా రంగంలో సేవలందిస్తూ పాలసీదారుల మన్ననలను పొందుతున్న ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ విజయ ప్రయాణానికి కారణమైన సహ ఉద్యోగులకు, ఏజెంట్లకు, పాలసీదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారాన్ని అందిస్తూ కంపెనీ ఎదుగుదలలో పాలుపంచుకోవాలని కస్టమర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్యాచ్ మేనేజర్ కొల్లూరు రాజు తోపాటు అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ భార్గవ్, ఆఫీసర్ శ్రీనివాస్, క్యాషియర్ రాజేంద్రప్రసాద్, కార్యాలయ సిబ్బంది, 50 మంది ఏజెంట్లు మరియు పాలసీదారులు పాల్గొన్నారు.




## అమెరికా బిడ్డల ఆదరణ మరువలేను: వద్దిరాజు

ఎంపీ రవిచంద్రకు మున్నూరు కాపుల ఘన సన్మానం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 12:**

ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని తొలిసారిగా ఖమ్మం విచ్చేసిన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించుకున్నారు. స్థానిక బుర్హాన్ పురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు ప్రముఖులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పలు రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు ప్రముఖుల సమక్షంలో ఆయనను భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటీవల తన అమెరికా పర్యటనలో అక్కడి మున్నూరు కాపు బిడ్డలు చూపిన ఆదరణ, ఆప్యాయత ఎన్నటికీ మరువలేనని అన్నారు. కొద్ది రోజుల తన పర్యటనలో అందర్నీ కలవలేకపోయినందుకు బాధపడుతున్నానని అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ మున్నూరు కాపులంతా అక్కడ కమ్యూనిటీ అవసరాల కోసం భవనాలు నిర్మించాలని తాను చేసిన సూచనకు గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ తోపాటు అక్కడి కుల బంధువులు అందరూ ఆమోదించారని గుర్తు చేశారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మున్నూరు కాపులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన మున్నూరు కాపులు ఇతరులను గౌరవించడంలో ఎప్పుడు ముందుంటారని అన్నారు. బిసీ కులాల్లోని ఇతర సామాజిక వర్గాలను కలుపుకొని పోతూ మున్నూరు కాపు కులాన్ని కూడా బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ప్రముఖులు మేకల భిక్షమయ్య, పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, కనకం జనార్ధన్, కార్పొరేటర్లు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, మాటేటి రామారావు, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట్ ,సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేకల నాగేందర్, బీఆర్ఎస్ నాయకులు పిన్ని కోటేశ్వరరావు, యాసా రామారావు, గుళ్లపల్లి శేషగిరిరావు, ఎర్రా అప్పారావు, యూత్ నాయకులు తోట రమేష్, వివిధ నియోజకవర్గాల బాధ్యులు, మాధురి మధు, మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సనాతన ధర్మ పరిరక్షణ సమితి రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

- ప్రముఖ యోగ గురువు బీరెల్లి చంద్రారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ నందు సెప్టెంబర్ నెల 14వ తేదీ ఆదివారం నాడు జరిగే సనాతన ధర్మ పరిరక్షణ సమితి పీఠాధిపతులు, మఠాధిపతులు, దేవాలయ ధార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ప్రముఖ యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక బాలాజీ గార్డెన్స్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి మఠాధిపతులు, పీఠాధిపతులు ఈసమావేశంలో పాల్గొంటారని చెప్పారు. మన సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలని, ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సనాతన ధర్మం భారతదేశం యొక్క జీవన విధానం అని, మానవ నాగరికతను మన సంస్కృతిని, ధర్మాన్ని తెలియజేస్తుందని ఆయన తెలిపారు. మన ధర్మం మీద మన మతం మీద జరుగుతున్నటువంటి దాడులను అరికట్టడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనటువంటి హిందూ ధర్మ పరిరక్షణ కోసం జరుగుతున్నటువంటి ఈ సమావేశానికి సూర్యాపేట పట్టణంలోని ప్రముఖులు మేధావులు, విద్యావంతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు కూడా మన దేవాలయాల గురించి తెలుసుకోవాలని, మన పిల్లలకి మన ధర్మం గురించి తెలియజేయాలని అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు వ్యవహారాలు తెలియకపోవడం వలన పిల్లలు చెడు మార్గంలో పయనిస్తున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా మన ధర్మం గురించి మన హిందూ మతం గురించి రేపటి భావితరాలకు తెలియజేసి వారిని సన్మార్గంలో నడిపించడానికి వారి వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారవేత్త ,సుధాకర్ పివిసి ఎండి మీలామహదేవ్, హీరో షోరూం యజమాని రాచర్ల కమలాకర్, ఇండియన్ గ్యాస్ యాజమాని తోట శ్యాం ప్రసాద్, వామ్ జిల్లా అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్త, భోనగిరి శ్యామ్ ప్రసాద్, లక్ష్మణాచారి, బిజెపి నాయకులు చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, అర్చకులు ధరూరి రామానుజాచార్యులు, మంత్రమూర్తి శంకరమూర్తి, రెంటాల సతీష్ శర్మ, పలువురు యోగా శిక్షకులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు




## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం దసరా శరన్నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్. బింగి సతీష్ తదితరులున్నారు.అనంతరం దేవాలయ ధర్మకర్తగా శ్రీ కటకం రాములు తో దేవాలయ కార్యాలయంలో సహాయ కమీషనర్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీ కె. కుమారస్వామి గారు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీ బింగి సతీష్, శ్రీమతి మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, శ్రీ పాలడుగుల ఆంజనేయులు, ప్రధానార్ధకులు శ్రీ భద్రకాళి శేషు, పర్యవేక్షకులు శ్రీ జి. కాంతికుమార్, సిబ్బంది మరియు భక్తులు అనేకమంది పాల్గొన్నారు.





## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ప్రభుత్వం తలపెట్టిన డ్రైడే కార్యక్రమం మలేరియా హెల్త్ అసిస్టెంట్ పి బాబు ఆధ్వర్యంలో కార్పొరేటర్ మరుపల్ల రవి కార్యక్రమంలో హాజరై ప్రగతి నగర్ లో ఉన్న నీరు నిల్వ ఉన్న గుంతలలో ఆయిల్ బాల్స్ ను వేసి ప్రజలనుదేశించి మాట్లాడినారు వర్షాకాలంలో ఇంటిలోని అక్కరకు రాని వస్తువులలో నీరు నిలువ ఉండటం వలన దోమలు పుట్టుక వచ్చి ప్రజలకు హాని తలపెట్టుతుందని కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు డివిజన్లో అనేకమంది ప్రజలు జ్వరము దగ్గు జలుబు డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వ్యాధులతో బాధపడుతున్నారనీ ఇంటిలోని చెత్తాచెదారా న్ని నిల్వ ఉంచుకోకుండా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలన్నారు కొందరు నిర్లక్ష్యంగా డ్రైనేజీలలో చెత్తాచెదారం వేయడం వలన డ్రైనేజీ నీరు బయటికి పోకుండా అచ్చటనే ము రు గునీరునిల్వ ఉండటం వల్ల ఆ ప్రాంతమంతా దుర్వాసనతో ఉండి దోమలు పుట్టుక వస్తున్నాయన్నారు ఇట్టి కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పి బాబు మలేరియా సిబ్బంది ప్రదీప్ రాజు సాయి ప్రసన్న లు ఉన్నారు.



# 11:30 గంటలు అయినా తెరుచుకొని రైతు భరోసా కేంద్రం

## రాయితీ విత్తనాల కొరకు ఎదురుచూస్తున్న రైతులు

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ ఏడాదిలోని వ్యవసాయ రైతులకు ప్రభుత్వం రాయితీపై పలు రకాల విత్తనాలను పంపిణీ చేస్తుంది. అయితే మండల కేంద్రంలో గల రైతు భరోసా కేంద్రంలో రాయితీపై రాజ్మా విత్తనాలు పొందేందుకు పలు గ్రామాల రైతులు శుక్రవారం ఉదయం రైతు భరోసా కేంద్రంలో పడి గా పులు కాస్తున్నారు. అయితే అధికారులు మాత్రం 11:30 వరకు కార్యాలయం తెరవలేదు. సమయపాల పాటించనీ అధికారులపై రైతులు మండిపడ్డారు. అధికారులు సమీపాలన పాటించి గిరి రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12నీలగిరి వార్త**

సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, -ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు- ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ-జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.

# డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

## ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం

## కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12నీలగిరి వార్త**

దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ- ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు- కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు- చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు- కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటంతో పాటు- భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఊ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్లు పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటు-ందని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకోవటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉండటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు- గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

# 1020 ఎండు గంజాయిని పట్టివేత



## రెండు వాహనాలు సీజ్ ముగ్గురు అరెస్ట్ ఇద్దరు పరారీ

## త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తాం

## ఉమ్మడి జిల్లా టాస్పోర్ట్ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ వెల్లడి

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

ముందస్తు పక్క సమాచారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గోమంగి పరిశార ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్థితిలో ఓ బొలెరో పిక్చర్స్ వాహనం రావడంతో దాన్ని తనిఖీ నిర్వహిస్తుండగా ఓ ఇసుక లారీ పై



ఒడిశా వైపు నుండి 1020 కేజీలు ఎండు గంజాయి వేసుకొని వస్తుంటటం గమనించి వాహనాన్ని ఆపగా అందులోనున్న ఇద్దరు వ్యక్తులు పరారవ్వగా ముగ్గురిని అదుపులోని తీసుకొని అరెస్టు చేశామనిఉమ్మడి జిల్లా టాస్పోర్ట్ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ విలేకరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరారైన ఇద్దరు వ్యక్తుల్ని త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్ ని నాశనం చేసుకోవద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గౌరేశ్వరరావు పాడేరు ఎక్స్ఛేంజ్ సీఐ టీ వీ వి ఎస్ఎన్ ఆచారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇష్ట రాజ్యాంగ దేవరపల్లి నల్లరాయి క్వారీ పనులు

- పూర్తిగా నిలుపుదల చేయాలని గిరిజనులు ఆవేదన,
- క్వారీ పనునిర్వహణలకు అడ్డుకుంటున్నారని గిరిజనులకు పోలీసులతో బెదిరింపులు,
- జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదు,

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

హుకుంపేట మండలంలో గబ్బంగి పంచాయితీ దేవరపల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీ నిలుపుదల చేయాలని గత ఏడాది నుండి స్థానిక గిరిజనులు అడ్డుకుంటుండడంతో కొంతమంది క్వారీ నిర్వాహకులు పోలీసుల చేత రాత్రి వేళల్లో పిలిపించి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ నల్ల క్వారీ నిర్వహణతో సమీప గ్రామాల గిరిజనులతో పాటు రైతులు చేపడుతున్న వ్యవసాయ పంటలను పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయని ఆయా గ్రామాల గిరిజనుల నివాస గృహాలు బీటలూరి నేలమటమవుతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు, గతంలో బోరింగ్ రిగ్గులతో నల్లరాయి క్వారీ బ్లాస్టింగులు చేస్తుండడంతో ఆ తాకిడికి సమీప గ్రామాల గిరిజనులతో పాటు నెలల వయసున్న శిశువులు, (చిన్నపిల్లలు) మృత్యువాత పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానికులు అంటున్నారు, క్వారీ నిర్వహణతో ఎంతోమందికి ఇబ్బందులు కలుగుతుందని చెప్పినందుకు రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్లకు పిలిపించుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సమీప గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ క్వారీ నిర్వహణపై గతంలో జిల్లా ఎస్పీ ,ఐటీడీఏ పీవో ,జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని గిరిజనులు అంటున్నారు, రోజురోజుకి క్వారీ నిర్వాహకులతో పాటు, వారి బినామీ వ్యక్తుల ఆగడాలు మరింత పెరుగుతుందని స్థానికులు అంటున్నారు, క్వారీ పనులు నిలుపుదల చేయాలని చెప్పినందుకు పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు అంటున్నారు, ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు భిన్నంగా క్వారీ నిర్వహణతో సమీప ప్రాంతాల పంటలను పూర్తిగా దెబ్బతింటుందన్నారు, క్వారీ బ్లాస్టింగ్లతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని సమీప గ్రామాల గిరిజనులు మండిపడుతున్నారు, ప్రతి శుక్రవారం పాడేరు ఐటీడీఏలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వినతులు లిచ్చిన





సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్వారీ నిర్వహణ పూర్తిస్థాయి నిలుపుదల చేయకపోతే ఐటీడీఏ జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ఆందోళన చేపడతామని ప్రభావిత గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

## టెండర్లను రద్దుచేసే అధికారం లేదన్న సత్యకుమార్

**అమరావతి,సెప్టెంబర్12నీలగిరి వార్త**

జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని .. పీపీపీ పద్ధతిలోనే చేపడుతున్నామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం.. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్‌డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. వృథా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలావుంటే గతంలో జగన్ శంకుస్థాపన చేసిన వైద్య కళాశాలలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మొండి గోడల మధ్య వైద్య విద్యార్థులు చదువుకుంటారా? అని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. పునాదుల దశలోనే వైద్య కళాశాలలు ఉంటే.. అడ్మిషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో.. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చేస్తున్న విమర్శలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. నోటికొచ్చినట్లు- జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5,800 కోట్లు- అవసరం. కానీ, ఐదేళ్లలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1,450 కోట్లే. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదు. ఈ విధానంలో వైద్య కళాశాలలు నిర్మించి, మౌలికవసతులు కల్పిస్తారు. నిర్వహణ మొత్తం ప్రభుత్వమే చేపడుతుంది. కళాశాలలు తొందరగా నిర్మించాలనే ఉద్దేశంతోనే ఈ విధానం తీసుకొచ్చాం అన్నారు.

# బీజేపీ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శులను సన్మానించిన డాక్టర్ వన్నాల

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఇటీవల ఎన్నికైన ప్రధాన కార్యదర్శిలు గౌతమ్ రావు , వీరేందర్ గౌడ్ , వేముల అశోక్ ని నాంపల్లిలోని రాష్ట్ర బీజేపీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువతో సత్కరించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.



# రంగిసింగిగుడ పాఠశాలలో సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి జి.గెన్ను

**డుంబ్రిగుడ : నీలగిరి వార్త ( ప్రతినిధి)**

మండలంలోని కితలంగి పంచాయితీ రంగిసింగిగుడ మోడల్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ-2 జిగెన్ను సందర్శించారు. ఈ సందర్భంగా శిధిల అవస్థలో ఉన్న పాఠశాలను పరిశీలించారు. నూతనంగా మంజూరైన నాడు నేడు ఫేస్1 నిర్మిస్తున్నభవనాన్ని, నాసిరకంగా కట్టిన రెండు మరుగుదొడ్ల గదులను పరిశీలించి అసంతృప్తి చందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మిస్తున్న పాఠశాల భవనం కనీసం పిల్లర్స్ కూడా పూర్తవ్వకుండా పశువుల తొట్టిల తయారైందని చెప్పారు. నాడు నేడు పేస్ 1 లో పాఠశాలకు 12 లక్షల రూపాయలు మంజూరు అయిందని చెప్పారు. ఈ విషయంపై గ్రామస్తులను ఆయన అడిగి తెలుసుకోగా ఉపాధ్యాయుడు సిహెచ్ నీలకంఠ, అతనిపై ఉన్న అధికారి దీనికి కారణం అని గ్రామస్తులు చెప్పినట్లు ఆయన చెప్పారు.



# తురకపాలెం సమస్యలపై ప్రత్యేక దృష్టి

## పరీక్షల నివేదికలు రాగానే చర్యలు

## న్యూ రాజరాజేశ్వరి పేటలో అదుపులోడయేరియా

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

**విజయవాడ,సెప్టెంబర్12నీలగిరి వార్త**

తురకపాలెంలో అనారోగ్య సమస్యలు, పలువురి మృతికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామని.. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వంద పడకల ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డయేరియాపై ఏపీ ప్రభుత్వ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో ప్రస్తుతం డయేరియా పరిస్థితి అదుపులో ఉందని చెప్పుకొచ్చారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పర్యటించారు. మెడికల్ క్యాంపులో రోగులతో మంత్రులు సత్యకుమార్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడారు. అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు.తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ వాటర్‌ను పరీక్షలకు పంపామని వెల్లడించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా తాగునీటి సరఫరా నిలిపి వేశామని చెప్పుకొచ్చారు. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలతో కూడా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు ఇచ్చామని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో 141 మంది డయేరియా (ఉశససరఛ ఈశ) బారిన పడ్డారని చెప్పుకొచ్చారు. డయేరియా బారిన పడ్డా అందరికీ చికిత్స చేశామని.. ఇప్పుడు 68 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు మంత్రి సత్యకుమార్ యాదవ్. డయేరియా వల్ల ఎవరూ చనిపోలేదని.. వదంతలు నమ్మొద్దని పేర్కొన్నారు. డయేరియా వచ్చిన వారు పలు రకాల కారణాలు చెబుతున్నారని తెలిపారు. పానీపూరీ తిన్నారని, నీళ్లు అని, వంకాయ, ఎండుచేప కూర తినడం వల్ల డయేరియా వచ్చిందని వారు అంటు-న్నారని చెప్పుకొచ్చారు. ఈ రిపోర్టులో కూడా నెగిటివ్ వచ్చిందని.. రెండో విడుత కూడా ల్యాబ్‌కు పంపామని వెల్లడించారు. బుడమేరు ప్రాంతం కాబట్టి.. భూగర్భ జలాలు కలుషితం అయ్యాయనే కోణంలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. డయేరియా ప్రబలిన వెంటనే అధికారులు వేగంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. మంత్రులు నారాయణ, సత్యకుమార్‌లు ఇక్కడకు వచ్చి ప్రజలతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఇక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, తాను ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గుంటూరులో జరిగే ఏఐఎస్ఎఫ్ సదస్సు జయప్రదం చెయ్యండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. బాబ్జి

విద్యా, వైద్య రంగాల కార్పోరేటీకరణను ఆపాలి

కాషాయికరణను అడ్డుకుందాం!!

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

విద్యారంగ సమస్యలపై గుంటూరులో ఈ నెల 13న జరగనున్న ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ.ఐ.ఎస్.ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం చోడవరం ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టల్ వద్ద పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. బాబ్జి మాట్లాడుతూ 'విద్య, వైద్య రంగం ప్రైవేటీకరణ ఆపాలని, కాషాయీకరణ అడ్డుకుందాం' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అధికారంలోకి రాకముందు నారా లోకేశ్ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అధికార పార్టీలో మంత్రి అయిన తర్వాత విద్యార్థుల్ని పూర్తిగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయలు రూ.600 కోట్లలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 10 లక్షల మందికి పైగా డిగ్రీలు, పీజీలు పూర్తిచేసుకుని ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపు జరగకపోవడంతో, చదివిన చదువుకు సర్టిఫికెట్లు లేక, పార్ట్ టైం పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ కళాశాల అభివృద్ధి కొరకే విద్యాశాఖ మంత్రి పని చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో 100శాతం సీట్లు కన్వీనర్ కోటాలో ప్రకటిస్తామని హామీ ఇచ్చి, పది మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో అమలపరుస్తున్నామని తెలియ జేసిన ఈ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇంతవరకు డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ పూర్తి కాలేదని, పీజీ కౌన్సిలింగ్ ఊసే లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వసతి గృహాలు సమస్యలు మధ్య కొట్టుమిట్టాడుతున్నాయని, విద్యార్థులకి పుష్టికరమైన భోజనం అందట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో 77 ను రద్దు చేసి ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ వర్తింప చేసేలా చేస్తానని చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో ఉద్యమాలు మరింత ప్రభావితం చేయడానికి రాష్ట్ర స్థాయి సదస్సు తోడ్పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు నాగదుర్గ, రాజు , నాయుడు, కార్తీక్ పాల్గొన్నారు



# ఏపీటీఎఫ్ ఏడు రోజుల నిరసన.. తహసిల్దార్ కు మెమోరండం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల తహసిల్దార్ కి మెమోరండం అందజేశారు.
పెండింగ్లో ఉన్న నాలుగు డిఎల్ ని వెంటనే విడుదల చేయాలనీ, 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలనీ, ఐ ఆర్ ప్రకటించాలని,ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలుకు పెంచాలని,విధానాన్ని యాప్ లో మరియు అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేయాలనీ, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలనీ, కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జిపిఏ నాయుడు, ప్రధాన కార్యదర్శి మండల ఫణి కుమార్, గౌరవాధ్యక్షులు లెక్కల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు కే. విజయలక్ష్మి, తురువోలు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇంటింటి సర్వే ను బహిష్కరిస్తాం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవ సమస్యకు కారణం అవుతున్న వాలంటీర్ విధులను బహిష్కరిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక. తరపున చీడికాడ మండలంలోని, స్థానిక మండల పరిషత్ ఏవో కి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగస్తుల ఐక్యవేదిక తరపున వినతి పత్రం సమర్పించాము. వాట్సప్ గవర్నెన్స్ కోసం అవగాహన కల్పిస్తూ డోర్ టు డోర్ సర్వే ప్రతి శుక్రవారం చేయమని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. గ్రామ వార్డు సచివాలయ ఐక్యవేదిక దీనికి పూర్తిగా విరుద్ధం కాబట్టి శుక్రవారం సాయంత్రం మండలంలో సచివాలయ ఉద్యోగస్తులు తమ వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలో గ్రామ సచివాలయ వివిధ శాఖల ఉద్యోగస్తులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చండి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఉల్లాస్ అక్షర ఆంధ్ర వాలంటరీల టీచర్లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.అక్షర ఆంధ్ర పేరుతో వయోజననిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలన్న ప్రభుత్వ ఉద్దేశాన్ని నెరవే చెందుకు కృషి చేయాలని రిటైర్డ్ హెడ్మాస్టర్ వి.టి విల్సన్ రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది వాలంటరీ ట్రైనింగ్ టీచర్లు హాజరయ్యారు. నిరక్షరాస్యులనుఅక్షరాస్యులుగాతయారుచేసి ఆర్థికంగా ఎదగడానికి సహాయ పడుతుందని పలువురు తెలిపారు కొవ్వూరు ఎంజీఎం హోమ్ ఎనిమిదవ సచివాలయంలో శుక్రవారం ఉల్లాస్ కార్యక్రమం పై వాలంటీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి . మెప్మా టీఎంసీ జెవివిఎన్ భవాని మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఆర్ పి లు వాలంటరీలు ట్రైనర్స్ హాజరయ్యారు.




# కామారెడ్డి బీసీ మహా గర్జన సభ వాయిదా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అధికార కాంగ్రెస్ కామారెడ్డి వేదికగా బీసీ మహా గర్జన పేరిట బహిరంగ సభకు ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఆ సభతో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాల మద్దతు కూడగట్టుకోవాలని పక్కగా వ్యూహ రచన చేసింది. ఈనెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభను పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తుండగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో సభను తాత్కాలికంగా వాయిదా వస్తున్నట్లుగా ఇవాళ ప్రకటించింది. సభకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులకు ఇబ్బందులు కలుగకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి. తిరిగి సభను ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని త్వరలోనే తెలియజేస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది.

# తహసీల్దార్ కు మెమొరాండం ఇచ్చిన ఏపీటీఎఫ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి సమస్యల సాధనకు నిరసన వారం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం తాళ్లపూడి మండల ఏపీటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో తాళ్లపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య కు మెమోరాండం అందజేసినట్లు మండల ప్రధాన కార్యదర్శి వై. శంకరం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగులో ఉన్న నాలుగు కరవు భత్యాలను విడుదల చేయాలన్నారు. 12వ పి ఆర్ సి కమీషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. వివిధ యాప్ లను తొలగించి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేసారు. అస్సెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. మెమో 57 అమలు చేయాలని 2003 డి ఎస్ సి వారికి పాత పెన్షన్ అమలు చేయాలని అన్నారు.
సి పి ఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘువీర శాస్త్రి, నాని, జి వి కె రాజు, కృష్ణ, కనకదుర్గ, శేషాబాయమ్మ ఉన్నారు




# తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఏపీటీఎఫ్

**కొవ్వూరు : నీలగిరి వార్త ప్రతిని**

సమస్యల సాధనకు నిరసన వారం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం కొవ్వూరు మండల ఏపీటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తహసీల్దార్ ఎం దుర్గాప్రసాద్ కు మెమోరాండం అందజేసినట్లు మండల ప్రధాన కార్యదర్శి షేక్ సలీం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగులో ఉన్న నాలుగు కరవు భత్యాలను విడుదల చేయాలన్నారు. 12వ పి ఆర్ సి కమీషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. వివిధ యాప్ లను తొలగించి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేసారు. అస్సెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. మెమో 57 అమలు చేయాలని 2003 డి ఎస్ సి వారికి పాత పెన్షన్ అమలు చేయాలని అన్నారు.
సి పి ఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్. సలీం, వెంకట స్వామి,గంగాభవాని,గౌస్ పాషా,రాధాకృష్ణ, జాన్ పాల్గొన్నారు.



# డిపో మేనేజర్ గా అభిరామ్ నాయక్ బాధ్యతలు స్వీకరణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ గా అభిరామ్ నాయక్ నియమితులయ్యారు ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో అభిరామ్ నాయక్ తెనాలి డిపోలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేశారు పదోన్నతులు పొంది కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ గా చార్జ్ తీసుకున్నారు. కొవ్వూరు గ్యారేజ్ మరియు బస్టాండ్ తనిఖీ చేసి బస్సులను బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి డిపో అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# కూలిన వంతెనలు, డైవర్షన్ రోడ్లు తక్షణమే పునరుద్ధరించాలి

ప్రజా రవాణా కు పటిష్టతకు చర్యలు చేపట్టాలి

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.

**చోడవరం / బుచ్చయ్యపేట నీలగిరి వార్త ప్రతినిది**



చోడవరం నియోజకవర్గంలో బి. ఎన్. రోడ్ లో వర్షాలు, వరదలకు కొట్టుకుపోయిన డైవర్షన్ వంతెనలు, రోడ్లు ను పునరుద్ధరించాలని ప్రజా రవాణా పటిష్టతకు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు నియోజకవర్గంలో విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై కొట్టుకుపోయిన ప్రధానవంతన, డైవర్షన్ వంతెనలను మంత్రి అమర్నాథ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ మూడు జిల్లాల్లోని సుమారు 150 గ్రామాలకు పైగా అనుసంధానం చేసే ప్రధాన బి.ఎన్. రోడ్డు లో వంతెనలు కొట్టుకుపోయి నెలలు, సంవత్సరాలు దాటుతున్నను పట్టించుకోని అధికార కూటమి ప్రభుత్వ పాలకులపై మండిపడ్డారు. నిత్యం వందలాదిమంది విద్యార్థులు ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రజలు ప్రయాణించే ప్రధాన బి.ఎన్. రోడ్డు లో వరసగా విజయరామరాజుపేట వడ్డాది లో వంతెనలు కూలిపోవడంతో ప్రయాణికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. చోడవరం నుండి వడ్డాది, వి.మాడుగుల, పాడేరు వెళ్లాలంటే సుమారు 15 కిలోమీటర్లు పైగా అదనంగా ప్రయాణించాల్సి వస్తుందని, ఈ రహదారిలో ఆర్టీసీ బస్సులు సరిగ్గా నడపనందున ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని, రహదారులన్నీ గోతులమయం కావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉద్యోగులు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో శిథిలమైన వంతెనల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెబుతున్నను నేటికీ వాటిని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్న పాలకుల అసమర్ధతను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి అమర్నాథ్ వెంట చోడవరం ఎంపీపీ గాడి కాశమ్మ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట సత్యనారాయణ సత్య మండల పార్టీ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, డివిఆర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, దొండా రాంబాబు, దొండా నారాయణమూర్తి, బుచ్చయ్యపేట మండల వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# 15న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి.!

గిరిజనులు చేపట్టే శాంతియుత నిరసనపై

పోలీసు ఆంక్షలు సరికాదు

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లురి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ ఈనెల 15న మండల కేంద్రం లో హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ, మరియు ఆదివాసీ గిరిజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ముద్రించిన, గోడపత్రికలను పోరాట కమిటీ నాయకులూ విడుదల చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ కో-కన్వీనర్,ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు,కన్వీనర్ ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన బుర్జ,మజ్జివలసా పంచాయితీ పరిధిలోనీ చిట్టంవలస,కుసుమ వలస గ్రామాల్లో, ప్రభుత్వం ఏకపక్షంగా హైడ్రో పవర్ పంపుడు ప్రాజెక్టు నిర్మాణానికి పునుకొంటున్నారాన్నరు.తక్షణమే ప్రోజెక్ట్ నిర్మాణ ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు,చట్టాలను తుంగలోతొక్కి ఆదివాసుల అభిష్టానాన్ని పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వం ఆదివాసుల భూములను అప్పజెప్పడం దుర్మార్గమైన చర్య అన్నారు అనుమతులను వెనక్కి తీసుకోకపోతే మరో బాక్సైట్ తరహా ఉద్యమం తప్పదని వారు హెచ్చరించారు.రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు సంక్రమించిన ప్రత్యేక హక్కులు చట్టాలను దిక్కరించి ప్రభుత్వాలు చేపడుతున్న ఏకపక్ష నిర్ణయాల కారణంగానే ఆదివాసులు రోడ్లపై కొచ్చి ఆందోళనలు చేపడుతున్నారాన్నురు. బాదితులకు అండగా నిలుస్తూ వివిధ ప్రజా సంఘాలు, నాయకులు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అనుమతి కోరితే బాధితులకు పోలీసులు సాకరించాల్సిందిపోయి సవాలక్ష ఆంక్షలు విధిస్తూ నోటీసులు జారీచేసి కార్పొరేట్ సంస్థలకు మద్దతు ఇవ్వడం సరి కాదన్నారు.బాధితులు శాంతియుతంగా చేపడుతున్న అందొలనాలపైన,నిరసన కార్యక్రమాలపైన పోలీసు ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమనికి ఎంపీటీసీ మజ్జి హరిబాబు,పోరాట కమిటీ నాయకులు మజ్జి క్రిష్ణ కుమార్,సాలేపి కామరాజు,సిరగం లవకుశ,చొంపి బట్టన్న, పోజారి బుద్దు,సాలెపి చొందోర్ పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ పరిధిలోని పాన్ షాప్ కిరాణా షాప్ లలో పోలీసు నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు

గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న ఇతరులకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవు టాస్క్ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ప్రభుత్వం నిషేధించిన గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లాలో విస్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు ఆనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లాలో గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు

# నేడు జాతీయ లోక్ అదాలత్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లాలోని న్యాయస్థానాల్లో పెండింగ్?లో ఉన్న కేసుల సత్వర పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 8 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎల్లారెడ్డి, బాన్సువాడ బిచ్కుంద కోర్టుల్లోనూ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు సమయానుకూలంగా, తక్కువ ఖర్చుతో, సఖ్యతతో న్యాయం అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కోర్టులలో కేసులు చాలాకాలం కొనసాగుతుంటాయని, దీని వల్ల సమయం, డబ్బు, శ్రమను కోల్పోతామని, లోక్ అదాలత్‌లో వివాదాలు పరిష్కరించబడతాయన్నారు. దీని వల్ల రెండు పక్షాలకూ న్యాయం జరుగుతుందన్నారు.సివిల్ కేసులు, భూవివాదాలు, ఒప్పందాలు, సొసైటీ వివాదాలు, ఫ్యామిలీ/మ్యారేజ్ సంబంధిత వివాదాలు, విడాకులు, భరణం, పిల్లల సంరక్షణ, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలకు సంబంధించిన రుణాల కేసులు పరిష్కరించబడతాయన్నారు. రికవరీ కేసులు, వాహన ప్రమాద పరిహార కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, విద్యుత్ బిల్లులు, టెలిఫోన్ బిల్లులు, ఇతర పబ్లిక్ యుటిలిటీ సర్వీసుల వివాదాలు, సత్వరం పరిష్కరించగలిగే ఇతర కేసులు, కోర్టులలో సంవత్సరాల తరబడి కొనసాగే కేసులు లోక్ అదాలత్?లో ఒక రోజుల్లోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమైతే, చెల్లించిన కోర్టు ఫీజు పూర్తిగా తిరిగి చెల్లించబడుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో తీసుకున్న తీర్పు తుదితీర్పుగా పరిగణించబడుతుందన్నారు. దానిపై అప్పీల్ ఉండదని పేర్కొన్నారు. జిల్లాలోని కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌లో పాల్గొని పెండింగ్ కేసులు, వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు.




## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 130 మంది మందు బాబులకు జరిమానా

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు తస్మాత్ జాగ్రత్త.

వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 130 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 130 మందిలో 70 మంది ద్విచక వాహనదారులకు ఒక్కొక్కరికి 2000/- రూపాయలు 30 మంది ద్విచక్ర వాహనదారులకు 5000/- 30 మంది టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులకు 10,000/- రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని ట్రాఫిక్ రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

- గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి మండలం లోని చిన్నమల్లారెడ్డి గ్రామంలోని వివిధ నిర్మాణ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పీడీ హౌసింగ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు మరియు వారి యొక్క సందేహాలను నివృత్తి పరిచారు. ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు.

ఇట్టి కార్యక్రమంలో వై.సుభాష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), రాము ఏ ఈ (హౌసింగ్), లు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సేవ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి





భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి సూచనలతో వేములవాడ రూరల్ పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కోనరావుపేట మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణని శాలువతో సన్మానించారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17నరేంద్ర మోడీ జన్మదినన్ని పురస్కరించు కొని సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయాలని అదేవిధంగా సెప్టెంబర్ 18న నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి బూత్ లో కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమంని విజవంతం చేయాలనీ సెప్టెంబర్ 25 న ప్రతి గ్రామ స్థాయిలో మొక్కలు నాటాలని అక్టోబర్ 2 నా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు అదేవిధంగా ప్రతి కార్యకర్త దేశీయ ఉత్పత్తులైన ఖాది వస్త్రాలను కొనుగోలు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం కార్యక్రమ కో కన్వీనర్ మందా రాజేందర్ మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ప్రధాన కార్యదర్శి తోటా శేఖర్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కొండయ్య పల్లికొండ నారాయణ గుంటి వంశీ కృష్ణ కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు ఆది జలంధర్ నల్ల వెంకట్ రెడ్డి పంచరపుల మహేష్ చొప్పరి కరుణాకర్ లింగంపల్లి రాజు కల్లెడ్ల నరేష్ లక్కం తిరుపతి మారం రాజేందర్ చొప్పరి కరుణాకర్ రోండ్ల మహేష్ ముస్కం సంజీవ్ సింగర వేణి హరీష్ సీనియర్ నాయకులు నేరెళ్ల మహేష్ ఆవునూరు తిరుపతి చందనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కొనరావుపేట మండల బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ నర్సయ్య కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి






రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలలోని కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య వట్టిమల్ల మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య తదితరులతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడని వారి నాయకత్వంలో పని చేస్తూ ముందుకు పోతామన్నారు

## బాలికపై లైంగిక దాడి చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరులో మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన దాసరి వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టిన సీఐ పి విశ్వం తెలిపారు . బాలికను యువకుడు ప్రేమ పేరుతో మోసం చేశాడని బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు దీనిపై ఎస్సీ ఎస్టి అట్రాసిట్ తో పాటు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

# యూరియా కోసం రైతుల తిప్పలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



యూరియా కష్టం పగోడికి కూడా రావద్దంటున్న రైతులు, అప్పుసొప్పులు చేసి పంటలు వేస్తే సమయానికి వాటికి వేయాల్సిన యూరియా దొరకకపోవడంతో పంటల పరిస్థితిని చూసి రైతన్న దిగాలు పడుతున్నాడు. ప్రస్తుతం వరి పంట జిల్లాలో పొట్ట దశలో ఉండడంతో చివరిసారిగా యూరియా తోపాటు పొటాష్ తదితర ఎరువులు చల్లుకునే కాలం. కాగా యూరియా ప్రైవేట్ దుకాన్లతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కూడా లభించకపోవడంతో రైతన్న దిగాలు పడుతున్నాడు. అర ఎకరం పొలం ఉన్న రైతు మొదలుకొని పదేకరాల వరి పంట ఉన్న రైతు వరకు కూడా యూరియా కోసం దుకాణాల వద్ద పడికాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కో దుకాణం వద్ద ఉదయం నాలుగు గంటల నుంచి క్యూ లైన్లో నిల్చుంటున్నారు. మరికొన్నిచోట్లనైతే నిల్చునే ఓపిక నశించిపోయి చెప్పులను క్యూ లైన్లలో పెట్టి ఎరువుల కోసం ఎదురుచూస్తున్నారు. అయినా ఒక్క బస్తా కూడా యూరియా లభించక రైతులు దిగాలుగా వెనుదిరుగుతున్నారు. మరికొన్ని చోట్ల మాత్రం ఆగ్రహంతో రోడ్డెక్కుతున్నారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా సరఫరా చేయని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుమ్మెత్తి పోస్తున్నారు. ఇలాంటి యూరియా కష్టాలు పగోడికి కూడా రావద్దు అంటూ పేర్కొనడం గమనార్హం. చివరి దశలో యూరియా లేకుంటే పంటలకు నష్టమే.. జిల్లాలో ప్రస్తుతం వరి పంటలు చివరి దశలో అంటే పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో యూరియాతో పాటు పొటాష్, 4జి గుళికలు తదితర పురుగుమందులను కూడా వేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఎరువులు అందకపోతే పంటలు నాశనం అవుతాయి. ఇప్పటి వరకు చేసిన కష్టం, పెట్టిన ఖర్చు అంతా వృథా అవుతుంది. ప్రస్తుతం చివరి దశలో ఉన్న పంటలకు యూరియా అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది. యూరియా కోసం రైతుల తిప్పలు కొనసాగుతున్నాయి. తెల్లవారుజామునుంచే సొసైటీ కేంద్రాల వద్ద యూరియా బస్తాల కోసం రైతులు క్యూలు కడుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గర్గుల్, చిన్న మల్లారెడ్డి తో పాటు కామారెడ్డి విత్తన, ఎరువుల పంపిణీ కేంద్రాల రైతులు గురువారం ఉదయం నాలుగు గంటల నుంచే క్యూ లైన్లలో నిలుచున్నారు. నిల్చునే ఓపిక నశించిన రైతులు చెప్పులను క్యూ లైన్లలో పెట్టి ఎరువుల కోసం ఎదురుచూశారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ అధికారులు టోకెన్లు ఇచ్చి మళ్లీ శుక్రవారం యూరియా వస్తుందని అప్పుడు అందరు రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చి పంపించివేశారు. వేకువజాము నుంచి యూరియా కోసం క్యూలైన్లో నిల్చున్న రైతులు మధ్యాహ్నం వరకు కూడా యూరియా లభించకపోవడంతో విసిగిపోయిన రైతులు రోడ్డెక్కుతున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని మండల కేంద్రాల్లో సొసైటీల వద్ద యూరియా కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. గురువారం కామారెడ్డి సొసైటీ పరిధిలోని చిన్నమల్లారెడ్డి, కామారెడ్డిలో రైతులు రాస్తారోకో చేశారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు కల్పించుకొని శుక్రవారం రైతులందరికీ యూరియా అందజేస్తామని హామీ ఇచ్చి టోకెన్లు ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా శుక్రవారం కూడా యూరియా రాకపోవడంతో మళ్లీ చిన్నమల్లారెడ్డిలో రైతులు రాస్తారోకో నిర్వహించారు.

# ఉద్యాన విశ్వ విద్యాలయ విద్యార్థుల విస్తృత సర్వే

డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలో బెర్రీ బోరర్ ఉనికిపై డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం నుంచి 7గురుతో కూడిన శాస్త్రవేత్తల ఆధ్వర్యాన కాఫీ తోటల్లో కాయతొలుచు పురుగు విపత్తు నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్వతిపురం ఉద్యాన విశ్వవిద్యాలయానికి చెందిన 44మంది విద్యార్థులతో సమగ్ర సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా సాగర, కొల్లాపుట్టు, కురిడి, కొర్రాయి పంచాయతీల పరిధిలోని బొడ్లమామిడి, కురిడి, కుసుమగుడ, సుక్రపుట్టు, బలియగుడ, శివనగర్, కించుమండ, బిట్రగండ, దిగువ కొల్లాపుట్టు, గత్తెరజిల్లేడ, బోందుగుడ, డుంబ్రిగుడ, చిన అంజోడ, నారింజవలస గ్రామాల్లోని కాఫీ తోటల్లో విద్యార్థులు సర్వే చేసి నివేదికను అందజేశారు. 250ఎకరాల్లో విస్తృత సర్వే జరిగింది. శాస్త్రవేత్తలు వెంకటరమణ, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్, ప్రవీన్, బిందు, క్రాంతికుమార్, సుజాత, జాన్సీరాణి, ఉద్యానవన శాఖ అధికారిని శీరిష, విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ వర్గ హక్కుల కోసం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పణ

**నీలగిరివార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి మండల ముదిరాజ్ మహాసభ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం సమర్పించి, ముదిరాజ్ వర్గానికి తక్షణ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గం రాజకీయ, ఆర్థిక పరంగా వెనుకబడింది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం, కాంగ్రెస్ పార్టీ మరియు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజులను బీసీ%-%డి నుండి బీసీ%-%ఏ లోకి మార్చాలి, కానీ జి.ఓ. నెం.15 జారీ అయినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని సంఘం కార్యవర్గ నాయకులు విమర్శించారు. మండల అధ్యక్షులు ప్యాలాల రాములు మాట్లాడుతూ, ముదిరాజ్ వర్గం శతాబ్దాలుగా రిక్షా కార్మికులు, కూలీలు, చిన్న వృత్తులపై ఆధారపడి ఆత్మగౌరవ జీవితం గడుపుతున్నప్పటికీ సరైన గుర్తింపు లేకపోవడం అన్యాయం అని పేర్కొన్నారు. ఇక వాగ్దానాలు కాదు అమలు కావాలనీ ముదిరాజుల ఐక్యతే మన బలం అని ముదిరాజ్ బంధువులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పండగ సాయన్న ముదిరాజ్, కేవల్ కిషన్ ముదిరాజ్, పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వంటి మహనీయులు వెలిసారు. వారు సమాజానికి చేసిన సేవలు మరువలేనివి. అలాంటి వర్గానికి హక్కులు ఇవ్వకపోవడం అన్యాయం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్యాలాల రాములు, ఉపాధ్యక్షులు నీల సిద్ధిరాములు, బోనగిరి ఎల్లయ్య, గాదె బలయ్య, జక్కుల అశోక్, జనరల్ సెక్రటరీ గొనె శ్రీకాంత్, మండల కమిటీ యూత్ అధ్యక్షుడు కిరణ్ తేజ, ఉపాధ్యక్షులు నీల రవి, జనుముల పోచయ్య, బత్తుల రాములు, కార్యవర్గ సభ్యుడు నిజ్జన మహేందర్, కన్నెబోయిన రాజు, ముదిరాజ్ సంఘ సభ్యులు మర్రి బాలకిషన్, బైండ్ల హనుమంతు, ఇసాయిపేట కాశీరాం తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం పై విచారణ

## హెచ్‌ఎం కు సోకాజ్ నోటీస్ ఎంఈఓ 2 రమణ

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

తాలింపు లేని చారు, గుడ్ల పులుసు విద్యార్థులు పెట్టిన సంఘటనపై మండల విద్యాశాఖ అధికారి 2 బి.వి.రమణ శుక్రవారం విచారణ నిర్వహించారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని గుంటి కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం సాంబారు, గుడ్ల కూర, అన్నం పెట్టాల్సి ఉండగా, తాలింపు లేని చారు, గుడ్ల పులుసు పెట్టిన విషయం విలేకరుల కంటపడగా విలేకరులు ఈ అంశంపై పత్రికల్లో కథనాలు ప్రచురితం చేశారు. నీలగిరి వార్త దినపత్రికలో పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపం అంటూ ప్రచురితమైన కథనానికి ఎంఈఓ స్పందించారు. శుక్రవారం పాఠశాలకు వెళ్లి విచారణ జరిపి ప్రధానోపాధ్యాయుడు పోతురాజుకు సోకాజ్ నోటీసు అందజేశారు. మరలా ఇటువంటి సంఘటనలో పునరావృత్తం అయితే నిర్వాహకులను మార్చడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



# మూడు రాజధానులు కాదు.. వికేంద్రీకరణ అన్నాం

## విజయవాడ-గుంటూరు మధ్య రాజధానితో ఖర్చు తగ్గుతుంది

## మాయాబజార్‌తో కోటరీ జేబులు నింపే పనిలో చంద్రబాబు

## రాజధానిపై మాట మార్చిన వైకాపా నేత సజ్జల

**అమరావతి,సెప్టెంబర్12నీలగిరి వార్త ప్రతినిధి**

రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. మూడు రాజధానులని అనలేదని, వికేంద్రీకరణ గురించే మాట్లాడామని మాట మార్చారు. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే ఖర్చు తక్కువ అవుతుందన్నారు.. అయితే, ఇంతకు ముందు అమరావతిని రాజధానిగా తీసేస్తామని మేం అనలేదన్నారు.. అమరావతిని కలుపుకొని ఢీసెంట్రలైజ్ అన్నాం.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నాం.. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారన్నారు.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే శాశ్వత పరిష్కారం అవుతుందున్నారు.. చంద్రబాబు తాను, తన కోటరీ జేబులు నింపుకునే ఆలోచన చేస్తున్నారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.. అమరావతిని మాయా బజారులాగా కట్టాలని అంటే లక్షల కోట్లు ఖర్చు అవుతుంది.. రాష్ట్రం భరించలేనంత ఖర్చు రాజధానికి అవుతుంది.. చంద్రబాబు రాజధానిని అప్పులు పాలు కాకుండా చూడాలని సలహా ఇచ్చారు. కేంద్రం రాజధానికి డబ్బు ఇస్తే ఎవరికి అభ్యంతరం లేదు.. కానీ, చంద్రబాబు లోను తీసుకోని రాజధాని కడుతున్నారని విమర్శించారు సజ్జల.. అమరావతిని జగన్ అభివృద్ధి చేశారన్న ఆయన... మేం పరిపాలన రాజధాని విశాఖ, న్యాయ రాజధాని కర్నూల్ అనుకున్నాం.. కానీ, మేం అనుకున్నది జరగలేదు.. అమరావతి ప్రాంతంలో రాజధాని కంటిన్యూ అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు.. అయితే, రాజధాని నిర్మాణం చంద్రబాబు చేతిలో ఉంది.. రాజధాని పూర్తి కాకపోతే వేరే ఆలోచన వచ్చే అవకాశం ఉందన్నారు.. మరోవైపు, రాజధాని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు సజ్జల.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే మహా నగరం తయారు అవుతుంది.. 500 ఎకరాల్లో రాజధాని సరిపోతుందని వైఎస్ జగన్ గతంలోనే చెప్పారు.. ఈ ప్రాంతంలో ఇప్పటికే పశ్చిమ బైపాస్ అందుబాటులో ఉంది.. తూర్పు బైపాస్ కూడా అందుబాటు-లోకి వస్తుంది.. దగ్గరలోనే బందరు పోర్టు కూడా ఉంది.. ఇటువైపు అయితే త్వరగా ఒక మహానగరం రెడీ అవుతుందన్నారు సజ్జల.. చంద్రబాబు ఇప్పుడు మళ్లీ ల్యాండ్ పూలింగ్ అంటున్నారు.. చంద్రబాబు లాండ్ పూలింగ్ అంటే అనుమానాలు వస్తున్నాయన్నారు సజ్జల.. లక్షల ఎకరాలు తీసుకుని ఏం చేస్తారు..? అని ప్రశ్నించారు.. రాజధాని కంటిన్యూ చేయడం చంద్రబాబు చేతిలోనే ఉందన్నారు.. రాజధాని పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఆలోచనలు రావు.. రాజధాని కాకపోయినా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం అన్నారు వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి..

# గొలుగొండ తహసిల్దార్ నిర్వాకంపై చీడికాడలో ఆదివాసీల ధర్నా

**చీడికాడ నీలగిరి వార్తా ప్రతినిధి**

గొలుగొండ తాశీల్దార్ పి. శ్రీనివాసరావు అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ. రెవెన్యూ విజిలెన్స్ విభాగం ఆదేశాలను అమలుపర్చాలనీ ,విచారణ అధికారిని నియమించాలనీ. ఆదివాసీల సాగు భూములను కాపాడాలనీ కోరుతూ ఆదివాసీలు శుక్రవారం చీడికాడ శివాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేసి రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్, ఏపీ ఆదివాసి గిరిజన సంఘం నేత కే జనార్దన్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో 5 మండలాలలో ఏజెన్సీ ప్రాంతాన్ని ఆసుకొని ఆదివాసీలు జీవిస్తున్నారు. ఈ గ్రామాలలో భూములను స్థానిక ఆదివాసీలే తరతరాలుగా సాగుచేసుకొని జీవిస్తున్నారూ. భూమి రికార్డులపై అవగాహన లేని ఆదివాసీలు సాగుబడి నమోదు చేయించుకోలేకపోయారు. తెలిసిన రెవెన్యూ అధికారులు ఆపని చేయలేదు. కాని ఆదివాసీల సాగును గూర్చి అందరికీ తెలుసనీ,అనకాపల్లి జిల్లా పరిధిలో వున్న ఆదివాసీ గ్రామాలకు షెడ్యూల్డ్ ప్రాంతాల రక్షణ లేదు, భూములకు విలువ పెరిగిపోవడంతో భూమాఫియా రంగంలోకి దిగింది. కొందరు అవినీతిపరులైన రెవెన్యూ అధికారులకు భారీగా లంచాలు ఆశచూపి, వెబెండ్ రికార్డులో ఏకపక్షంగా మార్పులు చేయిస్తున్నారు. సాగు అనుభవంలో ఆదివాసీలు వున్న వాస్తవాన్ని తొక్కిపెట్టి,గ్రామ రెవెన్యూ అధికారి,రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లతో తప్పుడు రిపోర్టులు రాయిస్తారు. కంప్యూటరు ఆపరేటర్ని దగ్గర పెట్టుకొని ఆన్లైన్ రికార్డులు మార్చేస్తున్నారన్నారు. గొలుగొండ మండలం, పాతమల్లంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో గదబ (పి వి టి జి) ఆదివాసీల సాగు అనుభవంలో వున్న 36 (23o13) ఎకరాలకు ఆన్లైన్ రికార్డు మార్చెసారు. సాగులో వున్న ఆదివాసీలకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. ఒక కేసులో వీఆర్వో .తో తప్పుడు రిపోర్టు రాయించాడు. మరో కేసులో అసలు విఆర్ఓ ఆర్ ఐ ల రిపోర్టు లేకుండా మార్చేసారన్నారు. పాతమల్లంపేట శివారు బుడ్డడపాడు గ్రామంలో 26 ఎకరాల భూమిలో కొండదొర ఆదివాసీలు సాగులో వుండగా రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి సాగులో వున్నట్లుగా దొంగ "పంచనామా" నివేదిక తయారు చేయించాడు. ఆవిధంగా కొన్ని నెలలు తేడాలోనే ఆదివాసీల సాగులో వున్న 62 ఎకరాల భూమికి ఎసరు పెట్టారన్నారు.




**రెవిన్యూ విజిలెన్స్ విభాగం ఆదేశాలు**

ఆదివాసీలు ఇచ్చిన వినతిపత్రాలపై రెవెన్యూ విజిలెన్స్ విభాగం, గిరిజన సంక్షేమ శాఖ, జాతీయ ఎస్ టి కమీషన్ విచారణ జరపమని ఆదేశాలు ఇచ్చారు. కాని నేటి వరకు ఎలాంటి విచారణ జరపలేదు.అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండల తహశీల్దార్ని విచారణ జరపమని ఆదేశాలు వచ్చిన వెంటనే అక్కడి జిల్లా కలెక్టర్ విచారణ అధికారిని నియమించారు. 28-4-2025న నర్సీపట్నంకు వచ్చిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను పి.శ్రీనివాసరావు అక్రమాలపై సాక్ష్యపత్రాలతో ఆదివాసీలు ఫిర్యాదు చేసారు. జూలై 12లోగా విచారణ పూర్తి చేస్తామని చెప్పినా ఆ పని జరగలేదు. మరొక వైపున పి.శ్రీనివాసరావు ఆన్లైన్ రికార్డులో మార్పులు చేసుకుంటూ పోతున్నాడు. గత అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఇతనిని సస్పెండ్ చేసారు. కలెక్టరు మారిపోగానే మళ్ళీ "లైన్"లోకి వచ్చేసాడన్నారు. ఈ సమస్యపై 2025 సెప్టెంబర్ 4 నుండి,2025 సెప్టెంబర్ 15 వరకు మండలాల్లో జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**సెప్టెంబర్ 22 - ఛలో నర్సీపట్నం**

పి.శ్రీనివాసరావుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ అధికారిని నియమించాలని, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 22, సోమవారం నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలనీ కోరారు.

# పిడబ్ల్యూడి రోడ్డు నుండి మంథని దేవుని పల్లి రోడ్డును పరిశీలించిన మంత్రి సీతక్క

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లాలో క్రిందటి నెలలో కురిసినటువంటి భారీ వర్షాలకు గాను రోడ్లకు భారీ నష్టం జరిగినందున రోడ్ల పునరుద్ధరణ లో భాగంగా శుక్రవారం జరిగినటువంటి తనిఖీ లో పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డును పరిశీలించిన పిఆర్ మంత్రి సీతక్క గవర్నమెంట్ అడ్వైజర్ షబ్బీర్ అలీ మరియు సి ఈ పి ఆర్ సమత. ఇందులో భాగంగా పి ఆర్ ఈ ఈ దుర్గాప్రసాద్ డిప్యూటీ ఈ ఈ స్వామి దాసు పాల్గొన్నారు.



# పాపయ్య మృతి తీరని లోటు - నల్లాల ఓదెలు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, బి.ఆర్.ఎస్ నాయకులు మల్లేష్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పరామర్శించారు. సంపత్ తండ్రి పాపయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఓదెలు శుక్రవారం జమ్మికుంట మండలం రామన్నపల్లికి వెళ్ళి పాపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాపయ్య మృతి ఎంతగానో కలచివేసిందని అన్నారు. పాపయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ తన ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. పాపయ్య మృతి మేడిపల్లి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు.



# డెయిరీ కళాశాలలో ఎంటెక్ కోర్సు మంజూరయ్యేలా కృషి చేస్తా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణలోనే కామారెడ్డిలో ఉన్న ఏకైక డెయిరీ కళాశాలలో బీటెక్?తో పాటు ఎంటెక్ కోర్సు అమలయ్యేలా ఢిల్లీకి వెళ్లి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆయన నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తూ కామారెడ్డి పట్టణంలోని డెయిరీ కళాశాల, పాత రాజంపేట శివారులో ఉన్న విజయ డెయిరీని ఆకస్మిక తనిఖీ చేశారు. డెయిరీ సరిహద్దులు గుర్తించాల్సిన అవసరం ఉందని వెంటనే కలెక్టర్?తో ఫోన్?లో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజయ డెయిరీ శిథిలావస్థలో ఉందని ఛైర్మన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా డెయిరీని త్వరలోనే ఆధునీకరిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డెయిరీ పరిశ్రమకు ఎంతోమందిని అందించిన గొప్ప కళాశాల అని కొనియాడారు.

సహకార వ్యవస్థ పటిష్టంగా ఉన్న కామారెడ్డి పాడి రైతుల సహకారంతో రాష్ట్రంలో పాలవెల్లువ తేవాలన్నారు. మంత్రి వెంట జీఎం మధుసూదన్, విజయ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, కిష్టారెడ్డి, నర్సింహారెడ్డి, డీడీ నాగేశ్వర్ రావు, కవిత, ధన్?రాజ్, లావణ్య, వైష్ణవి తదితరులు ఉన్నారు.



# పరిసరాల పరిశుభ్రత - సామాజిక బాధ్యత ఎం.పి.డి.ఓ. ఆంజనేయులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని చోడవరం ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. మండలంలోని గోవాడ మేజర్ పంచాయతీలో శుక్రవారం జరిపిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో గ్రామంలో చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు డ్రైనేజీలను శుభ్రం చేశారు. చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలించేలా చూడాలని తెలిపారు. ఇల్లు, దుకాణాల వద్ద చెత్త, మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యతగా గుర్తిస్తేనే అంటువ్యాధుల బారిన పడకుండా ప్రజారోగ్యం బావుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ.వో.పి ఆర్.డి రాజారావు, పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి నాయుడు, ఏఎన్ఎం నూకరత్నం, వెల్ఫేర్ అసిస్టెంట్ నాయుడు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# నిడదవోలు లో జరుగు సభను జయప్రదం చేయండి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

నిడదవోలులో ఈనెల 14వ తేదీన జరిగే ప్రగతిశీల భవన,ఇతర నిర్మాణ కార్మిక సంఘం, ఐ ఎఫ్ టి యు అనుబంధం నిడదవోలు జరిగే మహాసభలు జయప్రదం చేయాలని కొవ్వూరు పట్టణంలో ఐఎఫ్టియు నాయకులు అన్నారు అనంతరం పాంప్లేట్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రొంగల హరీష్, మరపట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో భవనిర్మాణ కార్మికులు అయినా తాపీ మేస్త్రీలు ఎలక్ట్రిసియన్సు పెయింటర్స్ రాడ్ బెండింగ్ వర్కర్స్ ప్లంబింగ్ వర్కర్స్ ఇసుక సిమెంటు పని చేసేటటువంటి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించబడతాయని వారు తెలిపారు. బి ఓ సి బోర్డు పునరుద్ధరణ కోసం భవిష్యత్తు కార్యాచరణ కూడా రూపొందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పెండ్యాల వీరబ్రహ్మం, సిరపరపు శ్రీనివాస్, రాజేష్ లు మాట్లాడుతూ కార్మికుల నిధులు గత ప్రభుత్వాలు ప్రక్క దారి పట్టించి దుర్వినియోగం చేసిన కుంభకోణంపై న్యాయ విచారణ జరిపి బివో సి బోర్డు కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. తక్షణమే బిఓసి బోర్డును పునరుద్ధరించి అన్ని రకాల సంక్షేమ పథకాలన్నీ అమలు జరపాలని వారు కోరారు ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకొని భవనిర్మాణ కార్మికులకు న్యాయం జరిగేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.



# మిరాయ్ వీఎఫ్ఎక్స్ అద్భుతం సోషల్ మీడియాలో ప్రశంసలు

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఫాంటసీ ఫిల్మ్ 'మిరాయ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని వీఎఫ్ఎక్స్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందంటూ నెటిజన్లు చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తాజాగా దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ పోస్ట్ పెట్టారు. దీని విడుదలకు ముందు విశ్వప్రసాద్ పలు ఇంటర్వ్యూల్లో ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌పై ధీమా వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా సినిమా విడుదలయ్యాక ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 'మా టీ-మ్‌ను చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. -ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కూడా నేను వీఎఫ్ఎక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాను (ఃసశ ÷ఎఎ÷ృ). ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజంగా అసాధారణమైన పనిని చేశారు' అంటూ టీ-మ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా విడుదల సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. మూవీ టీ-మ్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో కనిపించిన ఈ సినిమాకు మంచు విష్ణు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి విజయం సాధించాలని కోరుకున్నారు.








## సోషల్ మీడియాకు దూరంగా అనుష్క

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు- ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు- తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషరీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు- కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది



## రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

### నటి మాళవికా మోహనన్ వెల్లడి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ- మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది.




ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ-. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు- నిధి అగర్వాల్ మరియు రిద్ధీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంటర్టైనర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు- బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.